మేడ్చల్ కలెక్టరేట్‌లో ఉద్యోగుల నిరసన

-దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలంటూ డిమాండ్

ఖండిస్తూ మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డితో సహా జిల్లా అధికారులు,సిబ్బంది నల్ల బ్యార్జీలు ధరించి నిరసనలు తెలిపి ఆందోళన వ్యక్తం చేసిన దృశ్యం

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, నవంబరు 12, ప్రభాతవార్త

వికారాబాద్ జిల్లా కలెక్టర్,అదనపు కలెక్టర్, పలువురు అధికారులపై వికారాబాద్ జిల్లా కొడంగల్ నియోజకవర్గంలోని దుద్యాల మండలం లగిచెర్ల గ్రామంలో జరిగిన దాడిని ఖండిస్తూ మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో పలువురు అధికారులు, సిబ్బంది నల్ల బ్యార్జీలు ధరించి నిరసనలు వ్యక్తం చేశారు. మంగళవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో మధ్యాహ్నం జిల్లా అధికారులు, సిబ్బంది అందరు కలెక్టరేట్ ప్రాంగణంకు మూకుమ్మడిగా చేరి వికారాబాద్ జిల్లాలో కలెక్టర్, అదనపు కలెక్టర్, అధికారులపై జరిగిన దాడిని ఖండిస్తూ తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసిషియేషన్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా అధికార యంత్రాంగం, మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి, కలెక్టరేట్ ఎఓ రాంమోహన్, జిల్లా గెజిటెడ్ అధికారుల కమిటీ అధ్యక్షులు వినోద్‌కుమార్, ప్రధాన కార్యదర్శి కురుమూర్తి,కార్యవర్గసభ్యులు, పలువురు జిల్లా అధికారులు, సిబ్బంది బోజన విరామ సమయంలో నల్ల బ్యార్జీలు ధరించి దాడిని తీవ్రంగ ఖండించి ఆందోళన వ్యక్తం చేశారు. దాడి చేసిన వారిపై చట్టరీత్య కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఉద్యోగస్తులకు భద్రత ప్రభుత్వం కల్పించాలని వారు కోరారు. ఇటువంటి ఘటనల వల్ల అభద్రత భావన కల్గుతుందని, ఈ దాడికి పాల్పడిన వారిపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని, ఇటువంటి దాడులు పునరావృతం కాకుండ చూడాలని వారు కోరారు. దాడులు చేసిన వారిని గుర్తించి దోషులను కఠినంగ శిక్షించాలని వారు డిమాండ్ చేశారు. మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో వికారాబాద్ జిల్లా దాడి సంఘటన అధికార వర్గాలను ఆందోళనకు గురిచేసింది. జిల్లా స్థాయి ఉన్నత అధికారులకు కూడ రక్షణ లేకుండా పోయిందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. వికారాబాద్ సంఘటన అన్ని వర్గాల్లోనూ జిల్లాలో చర్చనీయాంశంగ మారింది.

ప్రభుత్వ ఉద్యోగులకు రక్షణ కల్పించాలి

-జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ ఉద్యోగుల నిరసన

రంగారెడ్డి జిల్లా ప్రతినిధి హైదరాబాద్, నవంబర్ 12 ప్రభాతవార్త : వికారాబాద్ జిల్లాలో ప్రభుత్వ అధికారులు, కలెక్టర్‌పై దాడులకు నిరసనగా జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ ఉద్యోగులు ఆయా కార్యాలయాల ముందు నిసరనలు వ్యక్తం చేశారు. విధి నిర్వహణలో భాగంగా జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్‌తో పాటు పలువురు ప్రభుత్వ అధికారులు సిబ్బంది సోమవారం వికారాబాద్ జిల్లా దుద్యాల మండలం లగచర్ల గ్రామానికి వెళ్లిన అధికారులపై కొంతమంది వ్యక్తులు రాళ్లతో దాడి చేయడాన్ని రంగారెడ్డి జిల్లాలోని వివిధ ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగ సంఘాల నాయకులు తీవ్రంగా ఖండించారు. ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా ప్రభుత్వ ఆదేశాల మేరకు విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులపై రాళ్ల దాడి చేయడం పట్ల ఉద్యోగ సంఘాలు భగ్గుమన్నారు. దీంతో మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం, ఎంపిడివో, ఎమ్మార్వో కార్యాలయాల ముందు విధులు నిర్వహిస్తున్న ఆయా శాఖల అధికారులు, సిబ్బంది విధులు బహిష్కరించి ఇలాంటి దాడులు దుర్మార్గమైన చర్యగా భావిస్తూ దాడిచేసిన ఆయా వ్యక్తులపై ప్రభుత్వం కఠినంగా శిక్షించాలని వారు డిమాండ్ చేశారు. దాడిచేసిన వారిని తక్షణమే అరెస్ట్ చేసి, ప్రభుత్వ ఉద్యోగులకు రక్షణ కల్పించాలని వారు డిమాండ్ చేశారు.

రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
వార్త

కారు బోల్తా నలుగురికి తీవ్రగాయాలు

శామీర్‌పేట, నవంబరు 12, ప్రభాతవార్త

జగ్గంగూడ-బొమ్మరాసిపేట్ గ్రామాల మధ్య జరిగిన రోడ్డు ప్రమాదంలో కారు బోల్తా పడి నలుగురికి తీవ్రగాయాలు అయ్యాయి. సోమవారం రాత్రి ఈ సంఘటన జరిగింది. శామీర్‌పేట పోలీస్‌స్టేషన్ పరిధిలోని జగ్గంగూడ-బొమ్మరాసిపేట్ గ్రామాల మధ్య గల అంగడిపేట్ బ్రిడ్జి వద్ద కారు అతివేగంగ వెళ్తూ అదుపు తప్పి బోల్తా పడి నలుగురికి తీవ్రగాయాలు అయినట్లు పోలీసులు పేర్కొన్నారు. తీవ్రంగా గాయపడిన వారికి ఆర్‌విఎం హాస్పిటల్‌కు చికిత్స నిమిత్తం తరలించినట్లు తెలిపారు. కర్కపట్ల ఫార్మా కంపెనీల నుంచి ఒక కారులో నలుగురు వ్యక్తులు బయలు దేరగా జగ్గంగూడ నుంచి బొమ్మరాసిపేట్ వైపునకు వెళ్తూ బ్రిడ్జి వద్ద అదుపు తప్పి కారు బోల్తాపడినట్లు పోలీసులు పేర్కొన్నారు. శామీర్‌పేట పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

నిర్మానుష్యంగా మారిన లగచర్ల..

-అర్ధ రాత్రి అరెస్టులు.. -ఇంటర్‌నెట్ సేవలు నిలిపివేత..

నిర్మాణుశ్యంగా లగచర్ల గ్రామం

దుద్యాల్,నవంబర్ 12, ప్రభాతవార్త: మండలంలోని లగచర్ల గ్రామం నిర్మాణుశ్యంగా మారింది. సోమవారం అధికారులపై జరిగిన దాడి ఘటనకు ప్రతిఫలంగా పోలీసు అధికారులు ఇలాంటి చర్యలు చేపట్టారు. కలెక్టర్, ఇతర శాఖల అధికారులపై ఆందోళనకారులు దాడీ చేయడంతో నిర్మాణుశ్య వాతావరణంగా గ్రామంలో సంతరించుకుంది. ఇందులో భాగంగా నింధితులను గుర్తించిన పోలీసులు అర్ధరాత్రి సుమారు 55 మందిని అరెస్టు చేసినట్లు సమాచారం. దీనికి తోడు ఫార్మా భాదిత గ్రామాలతో పాటు దుద్యాల, బొంరాస్‌పేట, దౌల్తాబాద్, కోడంగల్ మండలాల్లో ఇంటర్‌నెట్ సేవలు నిలిపి వేశారు. దీంతో సంబంధిత గ్రామాల్లో నిశ్శబ్ద వాతావరణం నెలకొంది.

అరెస్టు చేసిన వారిలో సంఘటనకు సంబంధం లేని వారిని దాదాపు 25 మందిని పోలీసులు విడిచిపెట్టినట్లు సమాచారం. ప్రధాన నింధితుడిగా గుర్తించిన బోగమోని సురేష్‌తో పాటు చాలా మంది పరారీలో ఉన్నారని, వారిని త్వరలో అదుపులోకి తీసుకోనున్నట్లు పోలీసులు తెలిపారు.

అధికారులపై దాడి కేసులో పోలీసుల అదుపులో నిందితులు

కొడంగల్,నవంబర్ 12ప్రభాతవార్త

దుద్యాల మండలంలోని లగచర్ల గ్రామంలో ఫార్మా కంపెనీల ఏర్పాటుపై ప్రజాభిప్రాయ సేకరణకు వెళ్ళిన జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్,అదనపు కలెక్టర్ లింగ్యానాయక్,కడా ప్రత్యేకాధికారి వెంకట్‌రెడ్డిలపై ఫార్మా భూ బాధితులు దాడులకు పాల్పడిన సంఘటనలో నిందితులను పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు తెలుస్తుంది.సంఘటనలో బొంరాస్‌పేట్ పోలీస్‌స్టేషన్‌లో కేసులు నమోదైనట్లు సమాచారం.ఈ మేరకు సోమవారం అర్ధరాత్రి లగచర్ల గ్రామంలో ఇళ్ళలో నిద్రిస్తున్న నిందితులను గుర్తించిన పోలీసులు అదుపులోకి తీసుకొని పరిగి,చెన్‌గోముల్ పోలీస్‌స్టేషన్‌లకు తరలించి విచారిస్తున్నట్లు తెలుస్తుంది.కాగా దాడి సంఘటనలో ప్రధాన నిందితుడని గుర్తించిన పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు తెలుస్తుంది.ఇదిలావుండగా అధికారులపై దాడి సంఘటనలో రాజకీయ కోణంపై పోలీసులు దర్యాప్తు చేపట్టినట్లు తెలుస్తుంది.అందులో భాగంగా సంఘటనలో ప్రధాన నిందితుడిగా భావిస్తున్న పోలీసులు అతను గత నాలుగు రోజులుగా ఎవ్వరెవ్వరితో ఫోన్‌లో మాట్లాడారు అనే అంశాలపై పోలీసులు ఆరా తీస్తున్నారు.నిందితుడి కాల్‌డాటాను పరిశీలించగా ఓ రాజకీయ పార్టీ నాయకుడికి పలుమార్లు ఫోన్‌లో మాట్లాడినట్లు పోలీసులు గుర్తించారు.సదరు నాయకుడు మరో పార్టీ ప్రధాన నాయకుడికి ఫోన్‌లో మాట్లాడినట్లు పోలీసుల గుర్తించినట్లు తెలుస్తుంది.

అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలి

-దిశ సమావేశంలో చైర్మన్, చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండ విశ్వేశ్వర్‌రెడ్డి

-బ్యాంకర్ల గైర్హాజరుపై మండిపడ్డ ఎంపి

దిశ సమావేశంలో మాట్లాడుతున్న చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి

వికారాబాద్,నవంబర్ 12, ప్రభాతవార్త: ప్రభుత్వ అధికారులు, ప్రజా ప్రతినిధులు కలిసి పని చేసి వికారాబాద్ జిల్లా అభివృద్ధికి కృషి చేయాలని దిశ చైర్మన్, చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండ విశ్వేశ్వర్ రెడ్డి అన్నారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా అభివృద్ధి సమన్వయ, పర్యవేక్షణ కమిటీ (దిశ) సమావేశం చైర్మన్ కొండ విశ్వేశ్వర్ అధ్యక్షతన జరిగింది. దిశ వైస్ చైర్మన్ డి.కే.అరుణ, జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, చేవెళ్ల, తాండూర్ శాసన సభ్యులు కాలే యాదయ్య, మనోహర్‌రెడ్డి, అదనపు కలెక్టర్లు లింగ్యా నాయక్, సుధీర్ లతో కలిసి చైర్మన్ కేంద్ర ప్రభుత్వం నుండి వివిధ శాఖలకు వచ్చే నిధులకు సంబంధించిన అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా చైర్మన్ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ, ప్రజల సమస్యలను పరిష్కరించే దిశగా అధికారులు నిస్వార్థంగా పనిచేస్తన్నారన్నారు. కేంద్ర ప్రభుత్వం వేలాది కోట్ల రూపాయలను ఇవ్వడం జరుగుతుందని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కేటాయిస్తున్న నిధులను సక్రమంగా వినియోగించుకునే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. దిశ ప్రాముఖ్యతను గుర్తించి సమావేశంలో ప్రతిపాదించిన, చర్చించిన, పరిష్కార విషయాలను 3 మాసాలకు ఒకసారి సమీక్షించుకోవలసిన అవసరం వుందని ఆయన పేర్కొన్నారు. పాఠశాలల్లో మౌలిక సదుపాయాలతో పాటు స్వచ్ఛ భారత్ కింద బాత్ రూమ్ లకు ప్రాధాన్యత కల్పిస్తూ కొత్త వాటికి ప్రతిపాదనలు ఇవ్వకుండా మరమ్మతులకు ప్రాధాన్యత కల్పించాలని ఆయన సూచించారు. పూడూరు మండలం మేడిపల్లి కలాన్ పాఠశాలను ఆదర్శంగా తీసుకుని, ప్రతి పాఠశాల అదే తీరుగా అభివృద్ధి పరిచేలా కృషి చేయాలని డీఈఓ ను ఆదేశించారు. పాఠశాలలకు సంబంధించి కరెంటు బిల్లు పెండింగ్‌లో ఉంటే కనెక్షన్ కట్ చేయవద్దని, ఏవైన అలాంటి సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని ట్రాన్స్‌కో ఎస్ఈ కి సూచించారు. ఉజ్వల పథకంలో భాగంగా మున్సిపల్ పరిధిల్లోని పనులు చేపట్టాలని, పర్యాటక కేంద్ర అభివృద్ధికి రూ.100 కోట్లు మంజూరు చేయడం జరిగిందని, ఇందులో భాగంగా అమృత్ పథకం కింద రైల్వే స్టేషన్ కు సంబంధించిన ప ఎలకు కొంత నిదుల ఎ కేటాయించి అభివృద్ధి చేయాలని ఆయన సూచించారు. అనంతగిరి, కోటపల్లి ప్రాజెక్టు పర్యాటకంగా అభివృద్ధి చెందుతున్న దృష్ట్యా పర్యాటకుల రవాణా సౌకర్యాన్ని పెంచేందుకు పర్యాటక నిధులు కొన్నింటిని మున్సిపాలిటీకి బదిలీ చేయాలని సూచించారు. వ్యవసాయ, ఉద్యానవన, పట్టు పరిశ్రమ రంగాల్లో కేంద్ర ప్రభుత్వం అందించే నిధులను రైతులు సద్వినియోగం చేసుకునేలా చూడాలని ఆయన తెలిపారు. కేంద్ర ప్రభుత్వం వివిధ శాఖలకు మంజూరు చేసిన నిధుల వివరాలు, ప్రతి బ్యాంక్ కు నిర్దేశించిన లక్ష్యాల వివరాలతో దిశ సమావేశానికి అధికారులు హాజరు కావాలని చైర్మన్ ఆదేశించారు. బ్యాంకర్లకు నిర్దేశించిన లక్ష్యాలను తప్పనిసరిగా అమలు చేసేలా చూడాలని ఆయన బ్యాంకర్లకు సూచించారు. బ్యాంకర్ల గైర్హాజరుపై ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. జిల్లాలోని రోడ్ల నిర్మాణాలకు ప్రతిపాదనలు త్వరగా పంపాలని ఆర్‌అండ్‌బి, పంచాయితీరాజ్ అధికారులను ఆదేశించారు. బోర్లు వేసి వాటిని మూసివేయక పోవడంతో ప్రమాదాలు సంభవిస్తున్నాయని, వాటిని అరికట్టేందుకు నీరు పడని పక్షంలో వదిలివేసిన బోర్లను వెంటనే పూడ్చేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. స్వచ్ఛ భారత్ కింద నిర్మాణాలు చేపట్టిన మరుగుదొడ్ల నిర్వహణపై మున్సిపల్ కమిషనర్‌లను వివరాలు అడిగి తెలుకున్నారు. అంగన్వాడీ పక్కా భవనాలు వుండేలా చర్యలు తీసుకోవాలని దిశ వైస్ చైర్మన్ డి.కే.అరుణ తెలిపారు. అసంపూర్తిగా మిగిలిపోయిన అంగన్వాడీ భవనాలు పూర్తి చేయాలని ఆమె పేర్కొన్నారు. పోషణ అభియాన్ కింద అంగన్వాడీలో గర్భిణీ మహిళలకు, బాలింతలకు పోషక ఆహారంతో పాటు బాలామృతాన్ని అందిస్తున్నారా అని సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. సమావేశంలో భాగంగా పంచాయితీ రాజ్, ఆర్ అండ్ బి, ఉపాధి హామీ, విద్యుత్, మిషన్ భగీరథ, జాతీయ రహదారులు, భూగర్భ జలాలు తదితర అంశాలపై సమీక్షించారు. ఈ సమావేశంలో డిఆర్డిఓ శ్రీనివాస్, పరిగి మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్ కుమార్, నామినేటెడ్ సభ్యులు వడ్ల నందు, రాజశేఖర్, జానకిరామ్, లలిత, మున్సిపల్ కమిషనర్లు జాకీర్ అహ్మద్, వెంకటయ్య, విక్రమ సింహ్మ రెడ్డి, ఆర్‌అండ్‌బి ఈఈ శ్రీధర్‌రెడ్డి వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

అధికారం కోల్పోయిన బిఆర్ఎస్ నేతల్లో తగ్గని అహంకారం

-మాజీ శాసన సభ్యులు కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి

మాట్లాడుతున్న మాజీ శాసన సభ్యులు కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి.

రంగారెడ్డి జిల్లా ప్రతినిధి హైదరాబాద్, నవంబర్ 12 ప్రభాతవార్త : వికారాబాద్ జిల్లా కలెక్టర్‌తో పాటు ప్రభుత్వ అధికారులు, ఉద్యోగులపై జరిగిన దాడి చాలా హేయకరమని మాజీ శాసన సభ్యులు, మహేశ్వరం నియోజవకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి తీవ్రంగా ఖండించారు. బీఆర్ఎస్ నాయకులు అధికారం కోల్పోయిన బాధలో రాష్ట్రం ప్రభుత్వంపై ఓ పథకం ప్రకారం..బురదజల్లడానికి సామాన్య, మధ్య తరగతి పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలను ప్రభుత్వంపై, ప్రభుత్వ అధికారులపై దాడులు చేయిస్తున్నారని అనడానికి విరాబాద్ జిల్లా దుద్యాల మండలం లగచర్ల గ్రామంలో జరిగిన సంఘటన నిదర్శణమని ఆయన విమర్శించారు. రాష్ట్రంలో కేటీఆర్, హరీష్‌రావు ఇలాంటి సంఘటనలను నిర్వహించడానికి కొంతమంది బీఆర్ఎస్ నాయకులను ప్రభుత్వ అధికారుల, పాలకులపై ఉసగొల్పడానికి శ్రీకారం చుట్టారనడానికి ఈ సంఘటనను స్పష్టంగా అర్థమవుతుందన్నారు. రాష్ట్రం ప్రభుత్వంలో ప్రభుత్వ అధికారులు, జిల్లా స్థాయి అధికారులు కానీ ప్రభుత్వ ఆదేశా మేరకు పనిచేస్తానరనే ఇంకితజ్ఞానాన్ని మరిచి బీఆర్ఎస్ నాయకులు వ్యవహరిస్తున్నారని ఆయన తీవ్రంగా విమర్శించారు. వికారాబాద్ జిల్లా లగచర్ల గ్రామంలో జరిగిన అధికారులపై రాళ్లడాడి, పిడిగుద్దులు, ఆ పరుగులు ప్రభుత్వ అధికారులపై వెంటబడి దాడి చేయడం ఆ దృశ్యాలు సోషల్ మీడియా, ఎలాక్ట్రానిక్ మీడియాలో చూస్తే సభ్య సమాజం తలదించుకునే విధంగా ఆ దృశ్యాలున్నాయని, ఈ దాడి చేయడం దురదృష్టకరమన్నారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం అన్ని విధాల చర్యలు తీసుకుంటుందన్నారు. ప్రభుత్వ అధికారులు మనోధైర్యంతో పనిచేయాల్సిన సమయం ఆసన్నమైందని చెప్పారు. ఇకనుంచి ఎక్కడ బీఆర్ఎస్ నాయకులు ప్రభుత్వ అదికారులపై దాడులకు దిగిన, అలాంటి సంఘటనలు పునరావృతమైన దానికి కాంగ్రెస్ ప్రభుత్వం, నాయకులు అండగా ఉంటారని ఆయన గుర్తుచేశారు. ఇలాంటి సంఘటనలతో రాష్ట్రం ప్రభుత్వంపై ప్రజలు తిగరబడుతున్నారని, తిరిగి గొప్పలు చెప్పుకునే ప్రయత్నాలు చేస్తున్నారని అలాంటి వారినిచూసి సభ్య సమాజం చీకొడుతుందన్న విషయాన్ని బీఆర్ఎస్ నాయకులు గుర్తుచేసుకోవాలని, ఇలాంటి సంఘటనలు మరోమారు జరిగితే తీవ్రమైన చర్యలుంటాయని ఆయన హెచ్చరించారు. ఆయనతో పాటు జిల్లా పార్టీ సీనియర్ నాయకులు దేవ భాస్కర్‌రెడ్డి, జంగారెడ్డి, బొక్క జంగారెడ్డి, అమరేందర్‌రెడ్డి, పలువురు సీనియర్ నాయకులు వేర్వురుగా ఈ సంఘటనపై తీవ్రంగా ఖండించారు.

అక్రమంగా తరలిస్తున్న 20 క్వింటాళ్ల రేషన్ బియ్యం స్వాధీనం

పోలీసులు స్వాధీనం చేసుకున్న రేషన్‌బియ్యం

ఘటకేసర్, నవంబర్ 12, ప్రభాతవార్త: రేషన్ బియ్యం కొనుగోలు చేసి అక్రమంగా తరలిస్తుండగా పోలీసులు 20 క్వింటాళ్ల బియ్యం స్వాధీనం చేసుకున్న సంఘటన ఘటకేసర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటేచేసుకుంది. ఘటకేసర్ మున్సిపల్ అవుషాపూర్, ఎదులాబాద్‌ల నుంచి అక్రమంగా పీడీఎస్ బియ్యం తరలిస్తుండగా ఇద్దరిని అదుపులోకి తీసుకొని బియ్యం సీజ్ చేశారు. అవుషాపూర్‌లో ఉండే ధరావత్ రమేశ్ (28) స్థానికంగా రేషన్‌బియ్యం కిలో పదిరుపాయల చొప్పున కొనుగోలు చేసి కిలో 13 నుంచి 15 రుపాయల చొప్పున విక్రయించేందుకు సంగారెడ్డి సమీపంలోని కోళ్లపారాల వద్ద పనిచేసే వారికి తరలిస్తుండగా పోలీసులు 5 క్వింటాళ్ల రేషన్‌బియ్యం స్వాధీనం చేసుకున్నారు. యాదాద్రిభువనగిరి జిల్లా తుర్కపల్లి మండలం చిన్నలక్ష్మాపూర్ పొట్టిమేరితండకు చెందిన మూడావత్ నిఖిల్‌నాయక్ ఎదులాబాద్‌లో రేష్‌కార్డుదారుల నుంచి బియ్యం కొనుగోలు చేసి స్థానిక గంగపుత్ర సంఘం సమీపంలోని ఖాళీ ప్రదేశంలో నిల్వచేసి గొల్కొండ తరలించడానికి యత్నిస్తుండగా పోలీసులు 15 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యం స్వాధీనం చేసుకున్నారు. ఈమేరకు రమేశ్, నిఖిల్‌నాయక్‌లపై కేసు నమోదు చేసి మొత్తం 20 క్వింటాళ్ల బియ్య ం సీజ్ చేసినట్లు ఘటకేసర్ ఎస్ఐ శ్రీకాంత్ తెలిపారు.

గ్రూపు-3 పరీక్షల నిర్వహణకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలి

-జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమాసింగ్

సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమాసింగ్.

రంగారెడ్డి జిల్లా ప్రతినిధి హైదరాబాద్, నవంబర్ 12 ప్రభాతవార్త : ఈ నెల 17, 18 తేదీల్లో జరిగే గ్రూపు 3 పరీక్షల నిర్వహణకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమాసింగ్ సంబంధిత అధికారులకు సూచించారు. మంగళవారం జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో పోలీస్, నోడల్ అధికారులు, శాఖ అధికారులతో గ్రూపు 3 పరీక్ష నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మట్లాడుతూ... ఈ నెల 17న రెండు పేపర్లు ఉంటాయని, ఉదయం 10 గంటల నుండి 12:30 గంటల వరకు మొదటి పేపర్ ఉంటుందని, మధ్యాహ్నం 3 గంటల నుండి సాయంత్రం 5:30 గంటల వరకు రెండవ పేపర్ నిర్వహించడం జరుగుతుందన్నారు. 18వ తేదిన ఉదయం తృతీయ పేపర్ ఉంటుందని తెలిపారు. అభ్యర్థులను పరీక్షకు ఉదయం 8:30 గంటల నుండి 9:30 గంటల గంటల వరకు అనుమతిస్తానరని, తర్వాత గేట్లు మూసి వేయడం జరుగుతుందన్నారు. ఆలస్యంగా వస్తే అభ్యర్థులను అనుమతించరని తెలియజేశారు. పోలీస్, నోడల్ అధికారులు, చీఫ్ సూపరింటెండెంట్‌లు, సంబంధిత శాఖ అధికారులు తమ విధులు సక్రమంగా నిర్వహించాలని కోరారు. గ్రూపు 3 పరీక్షకు జిల్లాలో 56394 మంది అభ్యర్థులు రాస్తున్నారని తెలిపారు. ఈ సమావేశంలో నోడల్ అధికారులు రామారావు, జడ్పి సీఈవో కృష్ణారెడ్డి, వైద్య ఆరోగ్య శాఖ అధికారి, ఇతర నోడల్ అధికారులు, డిపార్ట్‌మెంట్ అధికారులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

రూ.కోటి ఇచ్చి అధికారులపై దాడి చేయిస్తారా..

-తాండూరు ఎమ్మెల్యే ధ్వజం

విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న తాండూరు ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి

వికారాబాద్,నవంబర్ 12, ప్రభాతవార్త: లగచర్ల ఘటనలో రూ.కోటి ఇచ్చి అధికారులపై దాడీ చేయించారని బీఆర్ఎస్ నాయకులపై తాండూరు ఎమ్మెల్యే బియ్యని మనోహర్‌రెడ్డి మండిపడ్డారు. మంగళవారం వికారాబాద్ ఆర్‌అండ్‌బి అతిథి గృహంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వికారాబాద్ జిల్లా దుద్యాల మండలంలో అధికారులపై దాడి చేసిన సురేష్ అనే వ్యక్తి బీఆర్ఎస్ నాయకుల వద్ద డబ్బులు తీసుకొని దాడి చేయించాడని ఆరోపించారు. బీఆర్ఎస్ నాయకులే లగచర్లలో దాడి జరిపించి, మధుసూదనా చారి, ఇతర రాష్ట్ర స్థాయి నాయకులు పరామర్శించేందుకు రావడం సిగ్గుచేటని దుయ్యబట్టారు. ప్రజా బలం కోల్పోతామనే భయంతో ఇలాంటి దాడులకు పాల్పడుతున్నారని విమర్శించారు. లగచార్లలో జిల్లా కలెక్టర్, అధికారులపై జరిగిన దాడి లో బిఆర్ఎస్ నాయకులు ఉద్దేశాపూర్వకంగా సహకరించారని ఆయన ఆరోపించారు. రైతులతో మాట్లాడటానికి తీసుకెళ్లి జిల్లా స్థాయి అధికారులపై దాడికి పాల్పడ్డ బీఆర్ఎస్ నాయకులు సురేష్. బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, హరీష్‌రావు,కేసీఆర్ సూచనలతోనే దాడులు జరిగాయని ఆయన ఉద్ఘాటించారు. రాష్ట్రంలో రోజురోజుకు బీఆర్ఎస్ ఉనికి కోల్పోవడంతోనే ఇలాంటి దాడులకు ఆజ్యం పోస్తున్నారని, ప్రజలు తగిన బుద్ధి చెప్తారని అన్నారు. రైతులపై తమకు కూడా ప్రేమ ఉందని, వారికి ఎక్కడ అన్యాయం జరగకుండా తగిన విధంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. జిల్లా అభివృద్ధికి కృషి చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పనితీరును ఓర్వలేకనే బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నారని ఆయన విమర్శించారు. ఎమ్మెల్యే కాలే యాదయ్య మాట్లాడుతూ, గత ప్రభుత్వంలో చాలా సందర్భాలలో రైతుల నుండి భూసేకరణ చేసినప్పటికీ ఇలాంటి సంఘటనలు ఎప్పుడూ జరగలేదని, ఈ సంఘటన చాలా బాధాకరమని ఆయన తెలిపారు. జిల్లా కలెక్టర్ ఉన్నతాధికారులపై రాష్ట్రంలో ఎప్పుడూ లేని విధంగా దాడులు జరగడం విచారకరామని, దాడులకు పాల్పడిన వారిపై ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు.

పేదల ఇలవేల్పు మైసిగండి మైసమ్మ

-15 నుంచి 20వ వరకు

మైసిగండి మైసమ్మ అమ్మవారి జాతర

కడ్తాల్, నవంబర్ 12, ప్రభాతవార్త:

పేదల ఇలవెల్పు, శక్తి స్వరూపినిగా వెలుగొందుతూ ప్రసిద్ధి చెందిన కడ్తాల్ మండలం మైసిగండి మైసమ్మ అమ్మవారి జాతర, బ్రహ్మోత్సవాలు ఈ నెల 15 నుంచి 20 వరకు నిర్వహిస్తున్నట్లు ఆలయ ఫౌండర్ ట్రస్ట్ రమావత్ శిరోలి వంతునాయక్, ఆలయ ఈఓ స్నేహలతలు తెలిపారు. 6 రోజుల పాటు జరిగే ఉత్సవాల కోసం మైసిగండి మైనమ్మ ఆలయాన్ని విద్యుద్దీ పాలు, పచ్చటి తోరణాలు, పుష్పాలతో అలంకరించనున్నారు. 15న కార్తీక పౌర్ణమి అమ్మవారికి క్షీరాభిషేకం, విశేష అలంకరణ, కుంభ హరతి, 16న విశేష పూజ రాత్రికి పుష్పరథోత్సవం, 17న అమ్మవారికి రథోత్సవం, 18న శతంధీ హోమము విశేష పూజ, అమ్మవారికి బండ్ల తిప్పుట, బోనాలు, 19న శతచండీ హోమం, విశేష పూజలు కార్తీక దీపోత్సవం, 20న శతంధీ హోమము, పూర్ణాహుతి, అమ్మవారికి వివిధ కూరగాయలతో అలంకరణ వంటి కార్యక్రమాలను భక్తి శ్రద్ధలతో నిర్వ హిస్తున్నట్లు తెలిపారు. బ్రహ్మోత్సవాలు నేపథ్యంలో భక్తులకు ఆలయంలో అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేస్తున్నట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు.

ఫీల్డ్ అసిస్టెంట్ కుటుంబానికి సాయం

ఫీల్డ్ అసిస్టెంట్ కుటుంబానికి సహాయం అందిస్తున్న ఉడికే చంద్ర ప్రకాష్ దంపతులు

కుల్కచర్ల, నవంబర్ 12, ప్రభాతవార్త : మండల పరిధిలోని బండవెల్కిచెర్ల గ్రామానికి చెందిన ఫీల్డ్ అసిస్టెంట్ ఇల్లు మంగళవారం ప్రమాదవశాత్తు అగ్ని ప్రమాదానికి గురైంది. అందులో నగదు, బట్టలు తినే వస్తువులు బంగారం ఏవీమిగలకుండా కాలిపోవడంతో దిక్కుతోచని స్థితిలో బిక్కు బిక్కుమంటున్నారు. అతనికి కుల్కచర్ల మండల కేంద్రంలోని వీరభద్ర బట్టల దుకాణం యజమాని ఉడికే చంద్రప్రకాష్ దంపతులు ఫీల్డ్ అసిస్టెంట్ కుటుంబానికి తోచిన సహాయంగా బట్టలు, వంట సామా ్ల అందించారు. దీనిపై గ్రామంలోని నాయకులు ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తూ సంబంధం లేని వ్యక్తి అయినా సహాయం అందించినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు.

నేడు విద్యుత్ అంతరాయం

జిల్లెడుచౌదరిగూడ, నవంబర్ 12,(ప్రభాతవార్త): జిల్లెడు చౌదరిగూడ మండలంలోని ఆయా గ్రామాలలో బుదవారం విద్యుత్ అంతరాయం ఉంటుందని ఏఈ రవికుమార్ పటేల్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని వీరన్నపేట, తుమ్మలపల్లి, చౌదరిగూడ సబ్‌స్టేషన్ పరిదిలో ట్రీ కటింగ్ పనులు చేపడుతున్నట్లు ఆయన వివరించారు. ఉదయం 10గంటల నుంచి మద్యహ్నం రెండు గంటల వరకు పనులు కొనసాగు తాయని అన్నారు. వినియోగదారులు విద్యుత్ అంతరాయానికి సహకరిం చాలని ఆయన కోరారు.

నిమ్స్ ఆసుపత్రిలో కడా అధికారికి చికిత్స

కొడంగల్,నవంబరు 12ప్రభాతవార్త : కొడంగల్ నియోజకవర్గం దుద్యాల మండలం లగచర్ల సంఘటనలో తీవ్ర గాయాలైన కడా ప్రత్యేకాధికారి వెంకట్‌రెడ్డి హైద్రాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందు తున్నారు. ఫార్మా కంపెనీల ఏర్పాటుపై సోమవారం లగచర్లలో ప్రజాభిప్రాయ సేకరణకు కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్,అదనపు కలెక్టర్ లింగ్యానాయక్‌లతో కలిసి దుద్యాలకు చేరుకున్నారు.అనంతరం లగచర్ల గ్రామంలో ఫార్మా కంపెనీ ల ఏర్పాటుపై భూ బాధిత రైతులతో మాట్లాడేందుకు వెళ్ళిన కడా అధికారి వెంకట్‌రెడ్డిపై రైతులు మూకుమ్మడి దాడులకు పాల్పడడంతో తీవ్ర గాయాలై య్యాయి.దీంతో కడా ప్రతే ్యకాధికారిని హైద్రాబాద్‌కు తరలించి నిమ్స్‌లో చికిత్స పొందుతున్నట్లు సమాచారం.కాగా దాడిలో కడా ప్రత్యేకాధికారి చెవి పూర్తిగా దెబ్బతిన్నట్లు తెలుస్తుంది.

అధికారులపై దాడీకి నిరసన తెలిపిన కార్యదర్శులు

పూడూరు, నవంబర్ 12, ప్రభాతవార్త : భూసేకరణకు వెళ్లిన జిల్లా కలెక్టర్, అధికారులపై గ్రామస్తులు దాడీ చేయడాన్ని ఖండిస్తున్నామని పంచాయతీ కార్యదర్శులసంఘం జిల్లాఉపాధ్యక్షులు మాణిక్యం,కార్యదర్శి మురళీకృష్ణ గౌడ్‌లు అన్నారు.సోమవారం భూసేకరణకోసం రైతుల అభిప్రాయ సేకరణకు వికారాబాద్ జిల్లా కలెక్టర్‌తోపాటు,అధికార యంత్రాంగం దుద్యాల్ మండలం లగచెర్లకు వెళ్లగా రైతులు ఆందోళన చేసి రాళ్లదాడి చేయడం ఎంతవరకు సమంజసమని నిలదీశారు.ఈ సందర్భంగా మంగళవారం మండల పంచాయతీ కార్యదర్శుల అద్వర్యంలో పూడూరు మండల పరిషత్తు కార్యాలయంలో నిరసనలు చేసి మాట్లాడారు.ఫార్మాసిటీకి భూసేకరణకోసం లగచెర్లలో ప్రజాభిప్రాయ సేకరణకు వెళ్లిన అధికారులపై దాడీ చేయడం తగదన్నారు.ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

కుల సర్వేలో ఎస్సీ మాదిగ 31ను నమోదు చేయండి

ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు పెంటనోళ్ల నర్సింహ్మ

షాద్‌నగర్, ప్రభాతవార్త, నవంబరు 12 : ప్రభుత్వం చేపడుతున్న సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి కుల సర్వేలో భాగంగా ఎన్యుమరేటర్లు సర్వే వివరాలు నమోదు చేస్తున్న ఫారంలో ఎస్సీ మాదిగ 31 కోడ్‌ను నమోదు చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు పెంట నోళ్ల నర్సింహ్మ కోరారు. కొంతమంది ఎన్యుమరేటర్లు వివరాలు సేకరించే క్రమంలో ఉప కులం నమోదు చేస్తూ పెన్నుతో కాకుండా పెన్సిల్‌తో నమోదు చేస్తున్నారని అన్నారు. మాదిగ కులాన్ని జనాభా లెక్కల్లో తక్కువ చూపిస్తూ రాజకీయంగా, రావాల్సిన రిజర్వేషన్లు రాకుండా చేసే కుట్ర జరుగుతుం దన్నారు. మాదిగలంతా జాగ్రత్తగా ఉంటూ ఖచ్చితంగా ఎస్సీ మాదిగ కోడ్‌ను నమోదు చేయాలని సూచించారు.

దాత సహకారంతో కాలనీ నూతన భవనం ప్రారంభం

ఇబ్రహింపట్నం, నవంబరు 12, ప్రభాతవార్త : మంచాల మండలం ఆరుట్ల గ్రామంలోని ఎన్టీఆర్ కాలనీలో కాలనీ వెల్ఫేర్ భవనాన్ని మాజీ సర్పంచ్ కొంగర విష్ణువర్ధన్ రెడ్డితో కలిసి మరగోని మాసయ్య గౌడ్ ప్రారంభించారు. కాలనీ వెల్ఫేర్ భవన నిర్మాణానికి సహకరించిన మారగోని మాసయ్య గౌడ్ కు కాలనీ ప్రజలు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ కొంగర విష్ణువ ర్ధన్ రెడ్డి మాట్లాడుతూ.. కాలనీ ప్రజలకు సమావేశ మందిరంగా, అదేవిధంగా యువతకు స్టడీ హాల్ గా ఉపయోగపడుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అనంగళ్ళ యాదయ్య,మాజీ ఉప సర్పంచ్ పాండల జంగయ్య గౌడ్,మాజీ ఎంపీటీసీ కావాలి శ్రీనివాస్, గ్రామస్తులు రావుల భాషయ్య,దసరమోని రమేష్,గుడ్డిమల్ల చంద్రయ్య, కాలనీ ప్రజలు తదితరులున్నారు.

BEFORE THE MICRO & SMALL ENTERPRISES FACILITATION COUNCIL (MSEFC)RANGA REDDY REGION:: HYDERABAD.
Case no. 324/MSEFC/2024
Dispute Between:
M/s. A TO Z Industrial Services,
Flat No:- 1ST FLOOR 9-161,
1st Floor 9-161, Prajay Vergin County, Maheshwaram Mandal,
Ranga Reddy district-501359.
...CLAIMANT
Vs
M/s. Vijaya Sai Polymers,
Plot No.61, Plastic Park,
Mankhal Extension-501359.
...RESPONDENT
NOTICE
The above named Claimant had filed Reference and statement of claim against the Respondent for recovery of dues by statutory Arbitration as per MSMED Act of 2006. Respondent failed to comply with previous notices. Hence, this final notice requires Respondent to make his personal appearance before Facilitation Council located at GM DIC, S-31, Second Floor, Integrated District Offices Complex (IDOC), Collectorate, Ranga Reddy District, located in Kongarkalan (V), Ibrahimpatnam (M), Ranga Reddy District-Pin code-501510 on **16.11.2024 at 12.30 PM.** In case of non-compliance, the said claim will be decided on merits by Council.
// BY ORDER OF THE CHAIRMAN MSEFC : RANGA REDDY\\

హనుమాన్ ఆలయంలో మహాశివుని విగ్రహా ఆవిష్కరణ

పాల్గొన్న మల్కాజ్‌గిరి ఎంపి ఈటల రాజేందర్

మహాశివుడి విగ్రహా పూజలో పాల్గొన్న మల్కాజ్‌గిరి ఎంపి ఈటల రాజేందర్,పాల్గొన్నజిల్లా బిజెపిఅధ్యక్షులు పి.విక్రమ్‌రెడ్డి,మాజీ ఎంపిటిసి సగ్గు శ్రీనివాస్‌యాదవ్, తదితరులు.

శామీర్‌పేట, నవంబరు 12, ప్రభాతవార్త : అలియాబాద్ గ్రామ సమీపంలోని శ్రీహనుమాన్ ఆలయ ప్రాంగణంలో మహాశివుని విగ్రహా ప్రతిష్ట పూజా కార్యక్రమంలో మల్కాజ్‌గిరి ఎంపి ఈటల రాజేందర్ పాల్గొని పూజలు చేశారు.

సోమవారం రాత్రి శామీర్‌పేట మండలంలోని అలియాబాద్ చౌరస్తా సమీపంలోని శ్రీహనుమాన్ ఆలయంప్రాంగణంలో మాజీ ఎంపిటిసి సభ్యులు సగ్గు శ్రీనివాస్ యాదవ్ తండ్రి స్వర్గీయ సగ్గు సత్తయ్య జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన మహాశివుని విగ్రహంకు ప్రత్యేక పూజలు చేసి ప్రారంభించారు. దీనిలో ఎంపి ఈటల రాజేందర్‌తో పాటు జిల్లా బిజెపి అధ్యక్షులు పి.విక్రమ్‌రెడ్డి,అలియాబాద్ మాజీ ఎంపిటిసి సగ్గు శ్రీనివాస్‌యాదవ్, పలువురు నాయకులు కె.యాదగిరి, కె.కృష్ణారెడ్డి, శ్రీనివాస్, కుమార్, సత్యనారాయణ, భక్తులు పాల్గొన్నారు. ఆ తరువాత అన్నప్రసాద వితరణ కార్యక్రమం జరిగింది.

బదిలీ కౌన్సిలింగ్‌లో అక్రమాలపై చర్యలు తీసుకోవాలి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, నవంబరు 12, ప్రభాతవార్త : గత జూన్ మాసంలో జరిగిన ఉపాధ్యాయుల బదిలీల కౌన్సిలింగ్‌లో స్పౌజ్ పాయింట్ల దుర్వినియోగం చేసిన ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోవటంలో జరుగుతున్న నిర్లక్ష్యంపై మేడ్చల్ జిల్లా డిఇఓకు పలు ఉపాధ్యాయ సంఘాల వారు ధర్నా నోటీసును అందజేశారు. వెంటనే ఉపాధ్యాయులబదిలీకౌన్సిలింగ్‌లో స్పౌజ్ పాయింట్లను దుర్వినియోగం చేసిన వారిపై వెంటనే తగు చర్యలు తీసుకోవాలని ఈ నెల 20వ తేదీ వరకు స్పందించకుంటే మాత్రం ఈ నెల 21వ తేదీన ధర్నాకు దిగుతామని మెజార్టీ ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు స్పష్టం చేశారు.

ఈవిషయంపై జిల్లా విద్యాశాఖ అధికారికి ధర్నా నోటీసును అందజేయటం జరిగిందన్నారు. ఇప్పటికే పలు సార్లు డిఇఓను కలిసి వివరించామని, కలెక్టర్ ఇన్‌వార్డులో కూడ వినతిపత్రం అందజేసి నట్లు, ఆర్‌జెడికి కూడ ఫిర్యాదు చేయటం జరిగిందని వారిపై క్రమ శిక్షణ చర్యలు ఎందుకు తీసుకోవటం లేదని పలు ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు ప్రశ్నించారు. స్పౌజ్ పాయింట్లను దుర్వినియోగం చేస్తూ పాఠశాల ఎంపికలోను తప్పిదం కౌన్సిలింగ్ నాటికి స్పౌజ్ జిల్లాలో పనిచేయనప్పటికీ ఎడిట్ ఆప్షన్ ఇచ్చినా మార్చుకోకుండ స్పౌజ్ వాడుకోవటం లాంటి తప్పిదాలను జెఎసి పక్షాన అనేక సార్లు డిఇఓకు, పలువురు ఉన్నతాధికారులకు ఫిర్యాదు లు చేయటం జరిగిందని, తప్పిదం చేసినట్లు విచారణలోనూ తేలినా ఉపాధ్యాయులపై క్రమశిక్షణ చర్యలు తీసుకోకుండ నిర్లక్ష్యం చేయటం జరిగిందని అన్నారు.

వెంటనే డిఇఓ స్పందించి స్పౌజ్ పాయింట్స్ దుర్వినియోగం చేసిన ఉపాధ్యాయులపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని మరింత జాప్యం చేస్తే మాత్రం ఉపాధ్యాయ సంఘాల జెఎసి పక్షాన 21న ధర్నాకు దిగుతామని పలు ఉపాధ్యాయ సంఘాల నాయకులు స్పష్టం చేశారు.

ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోవటంలో జాప్యం

ఆర్డీఓ సరితకు వినతి పత్రం అందజేసిన వికలాంగుల సంఘం నేతలు.

షాద్‌నగర్‌రూరల్, నవంబర్ 12, (ప్రభాతవార్త) : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్నా కుటుంబ సర్వేలో 21 రకాల వికలాంగుల వివరాలు సహితం నమోదు చేసేలా చూడాలని మంగళవారం ఎన్‌పీఆర్డీ వికలాంగుల సంఘం నేతలు షాద్‌నగర్ ఆర్డీఓ కార్యాలయంలో ఆర్డీఓ సరితకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వికలాంగుల సంఘం జిల్లా అధ్యక్షుడు భుజంగరెడ్డి మాట్లాడుతూ... ప్రభుత్వం చేపట్టిన కుటుంబ సర్వేలో వివరాలు నింపడానికి ఇచ్చిన ఫారాలల్లో దివ్యంగులా వివరాలు,షెడ్యూల్ నింపడానికి సమగ్రంగా లేదని, రాష్ట్రప్రభుత్వం వికలాంగుల కాలం విస్మరించడం దురదృష్టకారమని వారు ఆవేదన వ్యక్తం చేశారు. 21 రకాల వికలాంగుల వివరాలు నింపడానికి ప్రతి వైకల్యానికి ఒక కోడ్ ఉండేలా ఉంటే బాగుంటుందని ఇదే విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని ఆర్డీఓను కోరాడం జరిగిందని వారు పేర్కొన్నారు. ఆర్డీఓకు వినతి పత్రం అందజేసిన వారిలో డివిజన్ అధ్యక్షుడు చేగూరి శేఖర్‌గౌడ్, కార్యదర్శి అబ్బే సంతోష, డివిజన్ కమిటీ సభ్యులు మంగలి మల్లేష్, గౌసియ, పి.బిక్షపతి పాల్గొన్నారు.

కలెక్టర్‌పై దాడి చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలి

-డిజిపి జితేందర్‌కు వినతి పత్రం అందజేసిన రెవెన్యూ ఉద్యోగులు

చేవెళ్ల నవంబరు 3,ప్రభాతవార్త : వికారాబాద్ కలెక్టర్ ప్రతిక్‌జైన్ పై దాడిచేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని తెలంగాణ ట్రెసా అధ్యక్షుడు రవీందర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి గౌతమ్‌కుమార్‌లు రాష్ట్ర డిజిపి జితేందర్‌కు వినతిపత్రం అందజేశారు. మంగళవారం నగరంలోని డిజిపి కార్యాలయంలో డిజిపిని కలిసి ఉద్యోగులకు భద్రత కల్పించాలని కోరారు. వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతిక్‌జైన్, ఆదనపు కలెక్టర్‌లింగా నాయక్,ప్రత్యేక అధికారి వెంకట్‌రెడ్డి, మతాండూరు సబ్ కలెక్టర్ ప్రసాద్, కోడంగల్ తహసీల్దార్ విజయ్‌లపై అమానవీయ దాడిని తీవ్రంగా పరిగణించాలన్నారు. ధోఘులను కఠినంగా శిక్షించాలని, ఇలాంటి సంఘటలను పునరావృత్తం కాకుండా అన్ని చర్య లు తీసుకోవాలని కోరారు.రెవెన్యూ ఉద్యోగులపై జరిగిన దాడి అత్యంత అమానుషమైనదని, భూసేకరణ ప్రక్రియను జరపడానికి రైతులతో సంప్రదింపులు జరుపడానికి వచ్చిన అధికారులపై దాడి సంఘ విద్రోహ శక్తులుగా బావించాలన్నారు. ప్రభుత్వ విధులను అటంకం కలిగించేడమే కాకుండా ప్రభుత్వ అస్తులను ధ్వంసం చేసిన వారికిగుర్తించి నష్టాన్ని భర్తి చేయాలన్నారు. ప్రదాన కార్యదర్శి, మొయినాబాద్ తహసీల్దార్ గౌతంకుమార్ మాట్లాడుతూ ఇది ఉద్యోగులపై దాడి మాత్రమే కాదు వ్యవస్థపై జరిగిన దాడిగా పరిగణించాలన్నారు. ఉద్యోగుల రక్షణను కఠినచట్టాలను రూపోందిం

డిజిపి జితేందర్‌కు వినతి పత్రం అందజేసిన తెలంగాణ ట్రెసా అధ్యక్షుడు రవీందర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి గౌతమ్‌కుమార్‌లు

చాలన్నారు. రెవెన్యూ ఉద్యోగులకు సరైన న్యాయం జరగని పక్షంలో యావత్ 206 సంఘాల, పదిలక్షల మంది ఉద్యోగులతో జెఎసి కూడా రెవెన్యూఉద్యోగులకు సంఘీభావంగా అందోళన చేస్తామన్నారు. ఉద్యోగులపై దాడి చేచడంతో ఉద్యోగులు తీవ్ర మనస్థాపంకు గురౌతున్నారు. ఈకార్యక్రమంలో డిప్యూటి కలెక్టర్‌ల సంఘం అధ్యక్షుడు చంద్రమోహన్, ఉద్యోగ ఉపాధ్యాయ జెఎసి కార్యదర్శి ఏలూరి శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు నిరంజన్‌రావు, సభ్యులు మనోహర చక్రవర్తి, నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు రమణరెడ్డి, వరంగల్‌జిల్లా అధ్యక్షుడు రాజ్‌కుమార్, కార్యదర్శి సత్యనారాయణ, వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు క్రిష్ణయ్య, ప్రధాన కార్యదర్శి విజేందర్ పాల్గొన్నారు.

నిరంకుశ పాలన పోయి.. ప్రజా పాలన వచ్చింది : ఎమ్మెల్యే

నందిగామ నవంబర్ 12 ప్రభాతవార్త కాంగ్రెస్ ప్రభుత్వానికి అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళని, ఇచ్చిన మాట ప్రకారం ఆరు గ్యారెంటీ పథకాలలో మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, రైతు రుణమాఫీ కల్పించామని, షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ భరోసా ఇచ్చారు. మంగళవారం నందిగామ మండలం బండోని గూడ, బుగ్గోని గూడ గ్రామాలలో రేషన్ షాపులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో నిరంకుశ పాలన పోయి ప్రజాపాలన వచ్చిందని అన్నారు. ఇబ్బందులు పడే వారిని, ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు రెండు గూడాలలో రేషన్ షాపులు ఏర్పాటు చేశామన్నారు. మీ కష్టాలు తీర్చడానికి కన్నీళ్లు తుడవడానికి ప్రజాపాలన ప్రభుత్వం వచ్చిందని, అర్హత గల ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు ఇస్తామని, ఇల్లు లేని ప్రతి నిరుపేదకు ఇల్లు మంజూరు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఎం శివ శంకర్ గౌడ్ , మాజీ ఎంపిటిసిలు కొమ్ము కృష్ణ, కుమార్ గౌడ్ , మం

డల పార్టీ అధ్యక్షుడు జంగ నర్సింలు,కాంగ్రెస్ నాయకులు పసల బుచ్చయ్య, జిల్లెల్ల బాల్ రెడ్డి, దాసరి వెంకటయ్య యాదవ్, సాల య్య, బుగ్గ నరసింహ, జాలగూడెం రాజు , జేట్ట శ్రీశైలం, కూతురు పాండు, ఆంజనేయులు, రత్నం తిరుపతయ్య, యాదయ్య, బండ శ్రీశైలం, కుమార్, రాములు, మల్లేష్, జనార్దన్, నరేందర్, శంకర్, మంకాల శ్రీశైలం, రాజశేఖర్, బుగ్గ శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

జాతీయస్థాయి ఖోఖో పోటీలు

శంషాబాద్. నవంబర్ 12. ప్రభాతవార్త : చిన్మయ మిషన్ ట్రస్ట్ ఎడ్యుకేషన్ సెల్ నిర్వహించిన జాతీ య స్థాయి ఖో ఖో ప్రతిష్టాత్మకమైన 10వ ఖేల్ మిలన్ ఖో ఖో టోర్నమెంట్ హైదరాబాద్ ఎయిర్‌పోర్ట్ క్యాంపస్‌లోని విజయవంతంగా జరిగాయి. ఈ క్రీడలకు శంషాబాద్ ఎయిర్ పోర్ట్ పరిధిలోని జీఎంర్ చిన్మయ విద్యాలయం ఆతిథ్యం ఇచ్చింది. ఈ టోర్నమెంట్‌లో వివిధ రాష్ట్రాలలోని 23 పాఠశాలల నుండి 540 మంది యువ క్రీడాకారులు పాల్గొన్నారు, వీరు అండర్16. అండర్14 విభాగాల్లో బాల బాలికల భాగంలో పోటీ పడ్డారు. టోర్నమెంట్ ప్రారంభ వేడుకలో పి.కె.ఎస్.వి. ముఖ్య అతిథిగా జీఎంఆర్ స్పోర్ట్స్ సీఈవో సాగర్. ఆంధ్రప్రదేశ్. తెలంగాణ ప్రాంతీయ అధిపతి పూజ్య స్వామీజీ చిద్ధమ్‌నంద పాల్గొని యువకులను ఆశీర్వదించారు.

పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

..కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అశోక్ కుమార్

చౌడాపూర్ నవంబరు12 ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఆరు గ్యారంటీలలో భాగంగా పేద ఇలా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అశోక్ కుమార్ అన్నారు.. పరిగి శాసనసభ్యులు డాక్టర్ రామ్మోహన్ రెడ్డి ఆదేశానుసారం, చౌడాపూర్ మండల పరిధిలోని చాకల్ పల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,గ్రామ మాజీ సర్పంచ్ శేఖర్ రాములమ్మ ఆధ్వర్యంలో లబ్ధిదారులకు గ్యాస్ సిలిండర్ సబ్సిడీ పాత్రలు అందజేశారు.. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ... ఇందిరమ్మ రాజ్యంలోనే పేదలకు ఇండ్లు,రేషన్ కార్డులు,ఇవ్వనున్నట్లు అందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సానుకూ లంగా ఉన్నారని, ఎన్నికల్లో హామీ ఇచ్చిన 6 గ్యారంటీ లలో భాగంగా ఇప్పటికే గృహలక్ష్మి పథకం కింద ఉచిత కరెంట్,మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం,2 లక్షల రైతు రుణమాఫీ,500 రూపాయలకు గ్యాస్ సిలిండర్ ప్రజలకు అందిస్తున్నామన్నారు...ఈ కార్యక్ర మంలో పిఎసిఎస్ వైస్ చైర్మన్ నాగరాజు,కాంగ్రెస్ పార్టీ



మండల మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రామ్మోహన్ శర్మ, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సలీమ్,చౌడాపూర్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రాము, గ్రామ కమిటీ అధ్య క్షుడు వెంకటయ్య,గ్రామ ప్రజలు,పార్టీ కార్యకర్తలు తది తరులు పాల్గొన్నారు..అధికారులపై దాడి చేయడం బాధా కరం సోమవారం లగిచర్ల గ్రామంలో వికారాబాద్ జిల్లా కలెక్టర్, కాడా చైర్మన్ పై దాడి చేయడం బాధాకరమని, కాంగ్రెస్ పార్టీ దాడిని తీవ్రంగా ఖండిస్తుందని, దాడి వెనుక ఎవరన్నా జైలుకు పంపడం ఖాయమని మండల అధ్యక్షుడు అశోక్ అన్నారు

ఎమ్మెల్యే గృహంలో సర్వే చేసిన సిబ్బంది



ఎమ్మెల్యే శంకర్ ఇంట్లో సర్వే వివరాలు సేకరిస్తున్న మున్సిపల్ సిబ్బంది

షాద్‌నగర్, ప్రభాతవార్త, (నవంబరు 12) : తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కుల గణనలో భాగంగా మంగళవారం మున్సిపల్ కమిషనర్ వెంకన్న, సమగ్ర సర్వే సిబ్బంది షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఇంటికి చేరుకొని వివరాలు సేకరిం చారు. ఈసందర్భంగా సర్వే సిబ్బంది అడిగిన అన్ని ప్రశ్నలకు ఎమ్మెల్యే సమా ధానం ఇచ్చారు. సర్వేకు సంపూర్ణంగా సహకరించిన ఎమ్మెల్యే శంకర్ సర్వే సిబ్బంది ధన్య వాదాలు తెలిపారు.

బాధిత కుటుంబానికి ఎల్‌వోసి అందజేసిన ఎమ్మెల్యే శంకర్

షాద్‌నగర్, ప్రభాతవార్త, (నవంబరు 12) : ఫరూఖ్‌నగర్ మండలం చించోడ్ గ్రామానికి చెందిన అంజమ్మ అనారోగ్యంతో హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందు తున్న విషయాన్ని నాయకులు,కార్యకర్తల ద్వారా తెలుసుకున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ బాధితురాలిని పరామర్శించి, ప్రభుత్వం ద్వారా రెండు లక్షల డెబ్బై ఐదు వేల రూపా యలకు చెందిన ఎల్‌వోసీని అందజేశారు. ఈ సందర్భంగా బాధితురాలు అంజమ్మ, ఆమె కుటుంబ సభ్యులు ఎమ్మెల్యేకు ధన్యవాదాలు తెలిపారు.

రాజీనామాను ఉపసంహరించుకున్న మున్సిపల్ వైస్‌ఛైర్మన్

షాద్‌నగర్, ప్రభాతవార్త, నవంబరు 12 : షాద్‌నగర్ మున్సిపల్ వైస్ చైర్మన్ ఎం.ఎస్. నటరాజన్ తన పదవికి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించిన విషయం విధితమే. తాజాగా తన రాజీనామాను ఉప సంహరించుకున్నారు. మొదట రాజీనామా చేస్తున్నట్లు స్థానిక మున్సిపల్ కమిషనర్ చీమ వెంకన్నకు తన రాజీనామా లేఖను అందజేశారు. ఆ తర్వాత ఆయన అజ్ఞాతంలోకి వెళ్లిపోయారు. బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే వై. అంజ య్య యాదవ్, మున్సిపల్ చైర్మన్ కె.నరేందర్ తదితర పార్టీ ముఖ్య శ్రేణులు ఆయన గృహానికి వెళ్లి రాజీనామా వ్యవహారంపై ఆక్షేపణలు చేశారు. ఈ వ్యవహారం రాజకీ యంగా ఇతర పర్యవసానాలకు దారితీసే అంశాలను వివరించడంతో వైస్ చైర్మన్ నటరా జన్ రాజీనామా వ్యవహారంపై వెనక్కి తగ్గారు. నటరాజన్ సేవలు పార్టీకి అవసరమే కాకుండా, ప్రజలు ఎంతో బాధ్యతతో ఈ పదవిని ఆయనకు అప్పగించారని తెలిపారు. తన రాజీనామా ద్వారా ఇతరులకు నష్టం జరగకూడదనే ఉద్దేశంతో రాజీనామాను వెనక్కి తీసుకున్నట్లు తెలుస్తుంది. ఉపసంహరణ లేఖను వ

కలెక్టర్,కాడా చైర్మన్ పై దాడి దురదృష్టకరం

పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి

పరిగి, నవంబర్12 ప్రభాతవార్త : వికారాబాద్ జిల్లా, కొడంగ ్ల్ నియోజకవర్గం, దుద్యాల మండలం లగిచర్ల గ్రామంలో ఫార్మా కంపెనీ ఏర్పాటుపై రైతుల నుంచి అభిప్రాయ సేకరణకు వచ్చిన జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్, కడా చైర్మన్ వెంకటరెడ్డి, అడిషనల్ కలెక్టర్ లింగ్య నాయక్ పై దాడిచేయడం దురదృష్టకరమని, దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాననిపరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి తెలిపారు.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దుద్యాల మండలంలో ఫార్మా కంపెనీతో పాటు ఇండస్ట్రియల్ కారిడార్ ఏర్పాటు చేసి నిరుద్యోగులకు ఆశ్రయం కల్పించాలనే ఉద్దేశంతో ప్రక్రియ ప్రారంభించారని, (కలెక్టర్ ని తప్పుదోవ పట్టించి, ముందస్తు ప్రణాళిక ప్రకారం దాడి చేసి ఉండొచ్చని, ఈ చర్య పూర్తిగా బీఆర్ఎస్ నాయకుల పని అని, ప్రభుత్వం ఈ విషయంలో అసలు దోషులను వదిలే ప్రసక్తే లేదన్నారు.. ఈ దాడిని తీవ్రంగా ఖండిస్తూ, ప్రభుత్వ అధికారులకు అండగా నిలవాలని పార్టీ నాయకులను కార్యకర్తకు ఎమ్మెల్యే రామ్ మోహన్ రెడ్డి పిలుపునిచ్చారు

ప్రతి పల్లె నా సొంత ఊరే..!

బుగ్గోనిగూడకు బస్సు సౌకర్యం కల్పిస్తాం

ప్రజలకు హామీ ఇచ్చిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

నందిగామ నవంబర్ 12 ప్రభాతవార్త : మాది ప్రజా ప్రభుత్వమని ప్రజల కోసం ప్రతిక్షణం పని చేసేందుకు సిద్ధంగా ఉన్నామని, ప్రతి ఊరు, ప్రతిపల్లె, ప్రతితాండ నా సొంత ఊర్లుగానే భావిస్తానని, అందరూ నా కుటుంబ సభ్యులేనని షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. మంగళవారం నందిగామ మండలం బుగ్గోని గూడలో మహి ళలు బస సౌకర్యం కోసం ఎమ్మెల్యేను మొరపెట్టుకున్నారు. ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం ఆరు గ్యారంటీ పథకాలలో ఉచిత బస్సు సౌకర్యం కల్పించామని, బుగ్గని గూడ మహిళల కోరిక మేరకు అప్జల్గంజ్ నుండి శాంతి వనానికి వచ్చే ఆర్టీసీ బస్సును బుగ్గని గూడకు వచ్చేలా ఆ డిపో మేనేజర్ తో మాట్లాడుతామని భరోసా ఇచ్చారు. తాను ఎమ్మెల్యేగా లేనప్పుడు సైతం షాద్నగర్ నుండి బుగ్గోని గూడ వరకు బిటి రహదారిని నిర్మించిన దాఖలాలు ఉన్నాయని ఆయన గుర్తు చేశారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ఘట్‌కేసర్, నవంబర్ 12, ప్రభాతవార్త: విద్యుత్ పనుల నిర్వహణ కారణంగా బుధవారం పలు గ్రామాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం కల్గుతుందని నారపల్లి విద్యుత్ ఏఈ వి.ప్రదీప్‌కుమార్ తెలిపార

పారిశుధ్య కార్మికులని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి

-మున్సిపల్ సంఘం రాష్ట్ర కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి

అత్తాపూర్ నవంబరు12,ప్రభాతవార్త : రాజేంద్రనగర్ సర్కిల్ శాస్త్రిపురం డివిజన్ పరిధిలో మంగళవారం తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ స్టాఫ్ అండ్ ఔట్ సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) ఆధ్వర్యంలో కార్మికుల సమావేశం రాఘవేంద్ర కాలనీలో రాజేంద్రనగర్ మండల కార్యదర్శి టి.ఆనంద్ అధ్యక్షత నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా మున్సిపల్ సంఘం రాష్ట్ర కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి హాజరై మాట్లాడుతూ.... రాష్ట్ర ప్రభుత్వం మున్సిపల్ కార్మికులందరినీ ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని అన్నారు. మున్సిపల్ కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలి కార్మికులను పర్మినెంట్ చేసే అంతవరకు కనీస వేతనాలు 26 వేల రూపాయలు అమలు చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వమే నేరుగా మున్సిపల్ కార్మికులకు ప్రతి నెల ఒకటో తారీకు నాడు ట్రెజరీ ద్వారా వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.కార్మికులకు కనీస వేతనాలు పెంచకుంటే డిసెంబర్ నెలలో పోరాటాలు ఉధృతం చేస్తామని ప్రభుత్వానికి హెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో శానిటేషన్ ఫీల్డ్ అసిస్టెంట్స్ జ్ఞానేశ్వర్, శ్రీకాంత్, అరుణ్, వెంకటేష్, విక్రమ్, కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

శాస్త్రీపురం డివిజన్ నూతన కౌన్సిల్ ఎన్నిక

అధ్యక్షులు రంజిత్, కార్యనిర్వక అధ్యక్షులు వేణు, ఉపాధ్యక్షులు అనిత, రూబేల్, లక్ష్మీమ్మ, ప్రధాన కార్యదర్శి సి.శ్రీకాంత్ , సహకార కార్యదర్శులు శంకరయ్య, నరేష్, శకుంతల, కోశాధికారి సునీత, కౌన్సిల్ సభ్యులు సత్యమ్మ, శంకరమ్మ, రాములమ్మ , సత్తయ్య, గిరి, బాలమణి, అనిత, బుచ్చయ్య, సుశీల, జే.అనిత, దానియల్, మరో 6 మందిని కో ఆప్షన్ సభ్యులని ఏకగ్రీవంగా ఎన్నుకోన్నారు.

వ్యాపారస్తులు పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి : డిసి

అత్తాపూర్ నవంబరు12,ప్రభాతవార్త : వ్యాపారస్తులు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని రాజేంద్రనగర్ సర్కిల్ డిసి రవి కుమార్ పేర్కొన్నారు.మంగళవారం రాజేంద్రనగర్ సర్కిల్‌లోని డైరీ ఫామ్ దగ్గర పారిశుధ్య పనులను డిసి రవి కుమార్ పరిశీలించారు.ఈ సందర్భంగా పలు పాన్‌షాప్ నిర్వాహకులకు డస్ట్ బిన్ ఏర్పాటు చేసుకోవాలని డస్ట్ బిన్ లేకుండా విచ్చలవిడిగా రోడ్ల మీద చెత్త వేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.అనంతరం డిసి మాట్లాడుతూ... వ్యాపారులు నిర్వహించే ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని లేకుండా జరిమాన విధించడం జరుగుతుందని డస్ట్ బిన్‌లను ఏర్పాటు చేసుకొని చెత్త దానిలో వేయాలని సూచించారు.

సమగ్ర కుటుంబ సర్వే పరిశీలించిన డిసి

సమగ్ర కుటుంబ సర్వే రాజేంద్రనగర్ సర్కిలో పకడ్బందీగా నిర్వహిస్తున్నట్లు డిసి రవి కుమార్ పేర్కొన్నారు.మంగళవారం రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని కెన్‌వర్త్ అపార్ట్‌మెంట్స్‌లో కొనసాగుతున్న సమగ్ర ఇంటి ఇంటి కుంటుంబ సర్వేను డిసి రవి కుమార్ తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఎన్యూమరేటర్లు, సూపర్‌వైజర్లకు పలు సూచినలు చేశారు.డిసి మాట్లాడుతూ... కులగణనను వేగవంతంగా కొనసాగించాలని సర్వేకు వచ్చే అధికారులకు ప్రతి ఒక్కరూ సహకరించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అధికారులు,సిబ్బంది,పాల్గొన్నారు

సమగ్ర కుటుంబ సర్వేకు ప్రజలు సహకరించాలి

సికింద్రాబాద్, నవంబర్ 12 ప్రభాతవార్తః పేదలు,బడుగు బలహీన వర్గాల స్థితిగతులను అధ్యాయనం చేసివారికి ప్రభుత్వం సరైన రీతిలో సంక్షేమ పథకాలు అందించాలన్న లక్ష్యంతోనే చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వేకు ప్రతి ఒక్కరూ సహకరించాలని టీపీసీసీ కేకేసీ సికింద్రాబాద్ డీసీసీ జిల్లా చైర్మన్ గంట రాజు సాగర్ కోరారు. మంగళవారం సికింద్రాబాద్‌లోని తన క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు సమావేశంలో ఆయన మాట్లాడుతూ కులగణన చేస్తామని కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హీమీ మేరకు సమగ్ర కుటుంబ సర్వే ప్రారంభమైందన్నారు. ప్రభుత్వ ఉద్యోగాలు, ఉపాధి కల్పన తదితర అంశాలపై సమగ్రమైన సమాచారం ప్రభుత్వం వద్ద ఉంటేనే అర్హులకు న్యాయం జరుగుతుందనే ఉద్దేశంతో సమగ్రమైన వివరాలు సేకరించాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. సర్వే గురిచి ప్రజలు అపోహలు పెట్టుకోవద్దని, సర్వేకు పూర్తిగా సహకరించాలని గంట రాజుసాగర్ విజ్ఞప్తి చేశారు.

సిసి రోడ్డు పనులను పరిశీలించిన కార్పొరేటర్

పురానాపూల్,నవంబర్ 12ప్రభాతవార్త: దాదాపు పురానాపూల్ డివిజన్ ప్రజలకు అందుబాటులో ఉంటూ అనేక అభివృద్ధి పనులను చేపట్టినట్లు డివిజన్ కార్పొరేటర్ సున్నం రాజ్‌మోహన్ తెలిపారు.ఈ మేరకు డివిజన్ పరిధిలోని సన్నం గల్లీ వీధిలో చేపడుతున్న సిసి రోడ్డు అభివృద్ధి పనులను ఆయన అధికారులు, మజ్లీస్ కార్యకర్తలతో కలిసి పాదయాత్ర చేసి తెలుసుకున్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు వేసే ముందుపైపు లైన్‌లను నిర్మించుకోవాలన్నారు.కొత్త సిసి రోడ్డు వేసిన తరువాత ఎలాంటి పనులను చేపట్టవద్దని సూచించారు.ఈకార్యక్రమంలో మజ్లీస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

రోగులకు మెరుగైన వైద్యసేవలను అందిస్తాం

బేగంబజార్,నవంబర్ 12ప్రభాతవార్త: చెవ్వు,ముక్కు,గొంతు నొప్పితో భాదపడుతూ వైద్యం కోసం వచ్చే రోగులకుమెరుగైన వైద్యసేవలను అందించడం జరుగుతుందని కోఠి ఇ.ఎన్.టి ఆసుపత్రి సూపరిండెంటెంట్ డాక్టర్ ఆనందచార్యులు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి రోజు ముక్కు, గొంతు, చెవ్వు నొప్పితో భాదపడుతూవచ్చే సుమారుగా 500 మంది రోగులకు ఓపి విభాగంలో వైద్యసేవలను అందించడం జరుగుతుందన్నారు.రోగిపరిస్థితి పట్టి అత్యవసర శ్రస్త చికిత్సలు చేయడం జరుగుతుందని వివరించారు.రోగులకు ఎలాంటి ఇబ్బందులు ఎదురైన తన దృష్టికి తీసుకు వస్తే వాటిని పరిష్కరించేందుకు గాను కృషి చేస్తానన్నారు.ప్రతి రోజు ఓపి ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 1గంట వరకు కొనసాగుతుందన్నారు.

రెచ్చిపోతున్న అవినీతి చేపలు

-కమిషనర్, జెడ్సీ చెప్పినా పటించుకోం.. అంతా మా ఇష్టం
-మూసాపేట సర్కిల్ 23లో అక్రమ నిర్మాణాలు కోకొల్లలు
-ఉదయం తనిఖీలు. సాయంత్రం సెటిల్‌మెంట్లు.. రాత్రి వసూళ్ళు..

హైదరాబాద్, నవంబరు12 ప్రభాతవార్త

మూసాపేట సర్కిల్ 23 పరిధిలోని అనేక ప్రాంతాల్లో అడ్డూ అదుపులేకుండా అక్రమ నిర్మాణాలు పెరిగిపోతున్నాయి. ఇక్కడ కీలక బాధ్యతల్ని నిర్వహిస్తోన్న ఓ మహిళా అధికారి అక్రమ నిర్మాణాలను అడ్డుకోవడం విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించడంలో అంతర్యమేమిటోనని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఒక్క మాటలో చెప్పాలంటే ఉదయం నిర్మానాల తనిఖీలు, సాయంత్రం సెటిల్‌మెంట్లతో కొందరు అధికారులు, సిబ్బంది తమ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ బ్రోకర్లు, లైసెన్స్ ప్లానర్లతో తమ కింద పనిచేసే సిబ్బందితో అధికారులు రాత్రి వేళల్లో అక్రమ నిర్మానాలు సక్రమంగా సాగేందుకు అక్రమ వసూళ్ళు చేయిస్తున్నట్లు సమాచారం. అక్రమ నిర్మానాలను అడ్డుకోవాలని స్వయంగా జిహెచ్ఎంసి కమిషనర్‌తోపాటు జోనల్ కమిషనర్ ఆదేశాల్ని అధికారులు పట్టించుకోవడం లేదు. జెట్ వేగంతో అభివృద్ధి చెందుతున్న మూసాపేట సర్కిల్‌లోని కెపిహెచ్‌బికాలనీ, మూసాపేట, బాలాజీనగర్ డివిజన్లలో వెలుస్తున్న అక్రమ నిర్మాణాలకు సర్కిల్ 23 కార్యాలయంలో కీలక బాద్యతల్ని ఓ అధికారి, ఓ మహిళా అధికారితోపాటు బహుళ అంతస్తుల భవనాలు, వ్యక్తిగత గృహాల నిర్మాణాలు సక్రమంగా సాగేందుకు తమ సంపూర్ణ సహాయ, సహకారాలు అందిస్తున్నారు. దీంతో అక్రమ నిర్మాణాలు జోరుగా సాగుతున్నాయి. అనేక ప్రాంతాల్లో వ్యక్తిగత గృహాలతోపాటు వ్యాపార, వాణిజ్య సముదాయాలు అపార్ట్‌మెంట్లు పెద్దఎత్తున కొనసాగుతున్నాయి. దీంతో అధిక శాతం నిబంధనల్ని ఉల్లంఘిస్తూ నిర్మిస్తున్నవే. పెద్దఎత్తున పెరుగుతున్న నిర్మాణాలకు అనుగుణంగా జిహెచ్ఎంసి ఆదాయం కూడా పెరగాల్సి ఉంటుంది. అయితే మూసాపేట సర్కిల్‌లోని కొందరు అధికారులు చేతివాటానికి అలవాటు పడి అక్రమ నిర్మాణాలకు తమ వంతు సహకారం అందించి గ్రేటర్ ఆదాయానికి రూ.కోట్లలో గండికొడుతున్నారు. అక్రమ నిర్మాణాలు చేపడితే టౌన్‌ప్లానింగ్ విభాగంలోని కిందిస్థాయి ఉద్యోగులు అక్కడ చేరి హెడ్ ఆఫీసులో కలవాలని హుకుం జారీ చేస్తారు. ముడుపులు అప్పగిస్తేనే అక్రమ నిర్మాణం సక్రమంగా కొనసాగుతుంది. అనేక ప్రాంతాల్లో నిబంధనలకు విరుద్ధంగా జీప్లస్ ట్ వరకు అనుమతులు తీసుకుని ఐదారు అంతస్తుల నిర్మాణాలు కొనసాగుతున్నాయంటే అధికారులు ఏ మేర అక్రమ నిర్మాణాలకు సహకరిస్తున్నారో అర్థమవుతుంది. అనేక మంది బిల్డర్లు అయితే నిబంధనల్ని పూర్తిగా ఉల్లంఘిస్తున్నారు. సెల్లార్లలో నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు జరుగుతున్నా అడ్డుకునే నాధుడే కరువయ్యాడు. తీసుకున్న అనుమతుల కంటే అదనంగా అంతస్తుల్ని నిర్మిస్తున్నా పట్టించుకోవడంలేదు. అక్రమ నిర్మాణాలను అడ్డుకునే దానికంటే అందినంత దండుకోవడమే మేలు అన్న చందంగా కొందరు వ్యవహరిస్తుండడం వల్లే అడ్డదిడ్డంగా నిర్మాణాలు కొనసాగుతున్నాయి

జిహెచ్ఎంసి కార్యాలయం

రెచ్చిపోతున్న అవినీతి చేపలు
పట్టించుకోని జిహెచ్ఎంసి పెద్దలు..

మూసాపేట సర్కిల్ 23 కార్యాలయంలో ఓ మహిళా అధికారితోపాటు కొందరు వ్యక్తిగత గృహాల నిర్మాణాలకు సంబంధించి ఒక్కో దానికి లక్షలాది రూపాయల్ని రేటు కట్టి తమ వసూళ్ళ దందాను కొనసాగిస్తున్నట్లు తెలిసింది. ఇక్కడ నెలకొన్న అవినీతి వల్ల అనేక ప్రాంతాల్లో పెద్దఎత్తున అక్రమ నిర్మాణాలు వెలుస్తున్నప్పటికీ జిహెచ్ఎంసి కమిషనర్ కార్యాలయంతోపాటు కూకట్‌పల్లి జోన్ అధికారులు పట్టించుకోవడంలేదు. అక్రమ నిర్మానాలను గుర్తించి బిల్డర్లు నిర్మానదారులతో బేరసారాలకు దిగి అందినంత దండుకుంటున్న అవినీతి తిమింగలాలు తమ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నప్పటికీ ఉన్నతాధికారులు పట్టించుకోవడంలేదు. దీంతో తనకు అడ్డే లేదన్న ధీమాతో ఓ మహిళా అధికారి అక్రమ నిర్మానాలు సక్రమంగా సాగేందుకు తన వంతు సహకారం అదిస్తూ రెండు చేతులా సంపాదిస్తున్నట్లు గుస గుసలు వినిపిస్తున్నారు. వాస్తవానికి ఉన్నతాధికారులు సర్కిల్ పరిధిలో పర్యటించి అక్రమ నిర్మాణాల విషయంలో దృష్టిసారించి చర్యలు తీసుకోవాల్సి ఉండగా ఈ విషయంలో దృష్టిసారించడంలేదు. సర్కిల్ 23 టౌన్‌ప్లానింగ్ విభాగంలో నెలకొన్న అక్రమాలపై గ్రేటర్ ఉన్నతాధికారులు మౌనం వహించడం పట్ల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ మధ్య కాలంలో కొందరు మామూళ్ళ రేట్లను మరింతగా పెంచి తమ వసూళ్ళ దందాను నిరాటంకంగా కొనసాగిస్తున్నట్లు తెలిసింది. బిల్డర్లతోపాటు అక్రమ నిర్మానదారుల వద్ద రూ.కోట్లాది రూపాయల్ని కొందరు అధికారులు, సిబ్బంది ఏ మేర గడ్డి మేశారో అవినీతి నిరోధక శాఖ(ఏసీబీ) దృష్టి సారించాలని పలువురు కోరుతున్నారు.

సంస్థాగతంగా బిజెపిని బలోపేతం చేయాలి : గౌతమ్ రావు

హైదరాబాద్, నవంబర్ 12,ప్రభాతవార్త: సంస్థాగతంగా భారతీయ జనతా పార్టీని పటిష్టం చేసుకోవాలని హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షులు డా. ఎన్. గౌతమ్ రావు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. అనంతరం బీజేపి నగర కార్యాలయంలో నిర్వహించిన సంస్థాగత ఎన్నికలు 2024 కు సంబంధించి వర్కుషాప్ ను నిర్వహించారు. ఈ సందర్భంగా గౌతమ్ రావు మాట్లాడుతూ బూత్ స్థాయిలో బలమైన శక్తిగా అవతరించినప్పుడే ఎన్నికలలో ఆశించిన ఫలితాలు వస్తాయని ఆయన పేర్కొన్నారు. ప్రతి మూడు సంవత్సరాలకు ఒక్కసారి భారతీయ జనతా పార్టీలో సంస్థాగత ఎన్నికలు జరుగుతాయని, బూత్ స్థాయి నుండి జాతీయ స్థాయి వరకు ఎన్నికలు జరుగుతాయని గౌతమ్ రావు వివరించారు. అదేవిధంగా జిల్లా ఎన్నికల రిటర్నింగ్ అధికారిగా శ్రీకాంత్ నియమితులయ్యినట్లు ప్రకటించారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి మాట్లాడుతూ సిద్ధాంతాలకు కట్టుబడి పనిచేసే పార్టీ బీజేపీ అని ఆయన స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు ఆనంద్ గౌడ్, రాష్ట్ర సహ కోశాధికారి శ్రీనివాస్ రెడ్డి, వీరెల్లి చంద్రశేఖర్, శ్రీకాంత్, కార్పోరేటర్ ఉమా రమేష్ యాదవ్, కృష్ణ గౌడ్, సందీప్ సాయి, నంద కిషోర్ యాదవ్, పందిర్ల ప్రసాద్, చిట్టి శ్రీధర్, వనం రమేష్, రమేష్ యాదవ్, యశ్వంత్, ఓబీసీ మోర్చా హైదరాబాద్ సెంట్రల్ జిల్లా ప్రధాన కార్యదర్శి కేశబోయిన శ్రీధర్ పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడున్న గౌతంరావు, రాంచంద్రారెడ్డి, ఆనంద్‌గౌడ్ తదితరులు

కోడ్‌లు లేకుండా ముద్రించిన సర్వే పత్రాన్ని మార్చాలి

చిక్కడపల్లి, నవంబరు 12 ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న సమగ్ర కుటుంబ సర్వేలో 21 రకాల వికలాంగుల వివరాలు ఎక్కడ కూడా లేవని డెవలప్‌మెంట్ సొసైటీ ఫర్ ది డీఫ్(డిఎస్‌డి) జాతీయ కన్వీనర్ వల్లభనేని ప్రసాద్ ఆవేదన వ్యక్తం చేశారు. ఇదే అంశంపై మంగళవారం వికలాంగుల సంక్షేమ శాఖ డైరెక్టర్ బి.శైలజకు ఈమెయిల్, వాట్సాప్ ద్వారా వినతిపత్రాన్ని పంపారు. మంగళవారం బాగ్‌లింగంపల్లిలోని సంస్థ కేంద్రకార్యాలయంలో మాట్లాడారు. కుటుంబ యజమాని, కుటుంబ సభునయల వ్యక్తిగత వివరాలు సేకరించడానికి పార్ట్-1 ఫాంలో 13వ నెంబరు కాలమ్‌లో దివ్యాంగులు అని అడిగారని, 2016 వికలాంగుల హక్కుల పరిరక్షణ చట్టం 21 రకాల వైకల్యాలను గుర్తించిందని, సర్వే పత్రంలోని కాలమ్-13లలో కోడ్ నింపడానికి షెడ్యూల్ నింపడానికి సూచనలు పేరుతో ప్రత్యేకంగా హ్యాండ్‌బుక్ ఇచ్చారని, ఈపుస్తకంలో మిగతా వివరాలు సమగ్రంగా ఉన్నప్పటికీ వికలాంగుల వివరాలు మాత్రం సమగ్రంగా లేవన్నారు. ప్రభుత్వం 21 రకాల వికలాంగులను విస్మరించడం దురదృష్టకరమని, సర్వేలో వైకల్యాలను గుర్తించకుండా ప్రభుత్వం ఈ వర్గాలను మోసం చేసిందని, సకలాంగులకు, కులాలకు ఇచ్చిన ప్రాధాన్యత వీరికి ఎందుకు ఇవ్వడం లేదని విమర్శించారు. వికలాంగుల వివరాలు లేకుండా ప్రింట్ చేయడం అంటే వికలాంగులపట్ల వివక్షత తప్ప మరొకటి కాదని, ప్రభుత్వమే వికలాంగుల పట్ల వివక్షత చూపడాన్ని ఖండించారు. సర్వేలో 21 రకాల వికలాంగుల వివరాలు సేకరించడానికి ప్రతి వైకల్యానికి ఒక కోడ్ ఉండాల్సిన అవసరం ఉందని, వైకల్యాలను వెంటనే కోడ్‌లు కేటాయించి సర్వే కొనసాగించాలని డిమాండ్ చేశారు. 21 రకాల వైకల్యాలను సేకరించకుండా సర్వేకు వస్తున్న సిబ్బందిని నిలదీయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో డిఎస్‌డి జాతీయ కన్వీనర్‌లు వి.భారతి, కాటమోని వెంకటేశ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రసంగిస్తున్న డెవలప్‌మెంట్ సొసైటీ ఫర్ ది డీఫ్(డిఎస్‌డి) జాతీయ కన్వీనర్ వల్లభనేని ప్రసాద్

షియా ముస్లింలకు గవర్నర్ కోటా ఎమ్మెల్సీ కేటాయించాలి

షియా సివిల్ కౌన్సిల్ ఫర్ సోషల్ జస్టిస్ డిమాండ్

సమావేశంలో మాట్లాడతున్న షబ్బీర్ అలీమీర్జా, హిదాయత్ అలీ మీర్జా, మహ్మద్ అలీ హైదర్ తదితరులు

హైదరాబాద్, నవంబర్ 12,ప్రభాతవార్త: షియా ముస్లిమ్ రాజకీయంగా ఎదిగేందుకు గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీ గా అవకాశం కల్పించాలని షియా సివిల్ కౌన్సిల్ ఫర్ సోషల్ జస్టిస్ చైర్మన్ షబ్బీర్ అలీమీర్జా డిమాండ్ చేశారు.ఈమేరకు మంగళవారం నగరంలోని కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మైర్రో మైనార్టీగా ఉన్న షియాలను అన్ని సంస్థలు, ప్రభుత్వ శాఖలల్లో ప్రాధాన్యత పోస్టులు, రాజకీయంగా నామినేటెడ్ పోస్టులను ఇవ్వాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు. తాము 10లక్షలకు పైగా ఉన్నప్పటికీ ఎలాంటి పథకాలు అందకపోవడంతోపాటు, చదువుకునే విద్యార్థులకు ఉపకార వేతనాలు సైతం అందడం లేదన్నారు. తమకు జరగుతున్న అన్యాయంపై హైకోర్టులోపిటిషన్ వేయగా కేంద్ర రాష్ట్ర శాఖలకు అక్టోబర్ 4న హాజరుకావాలని అన్ని శాఖలకు ఆదేశాలు ఇచ్చిందన్నారు. కావున ప్రభుత్వాలు కోర్టు ఆదేశాలను అనుసరించి షియాముస్లింలకు ప్రాధాన్యత కల్పించాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో జాతీయ అధ్యక్షులు హిదాయత్ అలీ మీర్జా, సయ్యద్ షకీల్ హైదర్, నేషనల్ వైస్ ప్రెసిడెంట్ సయ్యద్ అబిద్ హుస్సేన్, జనరల్ సెక్రటరీ మహ్మద్ అలీ హైదర్, నేషనల్ కన్వీనర్ సయ్యద్ హైదర్ రాజాన క్వీ, అక్బర్ అలీ మీర్చా తదితరులు పాల్గొన్నారు.

కూన శ్రీశైలంగౌడ్‌ను కలిసిన కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు

పేట్ బషీరాబాద్, నవంబర్ 12, ప్రభాతవార్త

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం షాపూర్‌నగర్‌లోని తన నివాసం వద్ద పలువురు నాయకులు, పలు కాలనీ సంక్షేమ సంఘాల ప్రతినిధులు మంగళవారం మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలంగౌడ్‌ను మర్యాదపూర్వకంగా కలివారు. ఈ సందర్భంగా పలు వినతులు స్వీకరించిన ఆయన మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోసం, కాలనీల అభివృద్ధి కోసం సత్వర చర్యలు తీసుకుంటామని హామి ఇచ్చారు. అనంతరం పలు శుభకార్యాలకు ఆహ్వాన పత్రికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇంద్రసేనగుప్తా, శ్రీరాములు, యాదగిరి, నరసింహారెడ్డి, సురేష్, లింగం రవి, మల్లికార్జునరావు, మూర్తి, వెంకట్, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోండి : సిపిఐ

తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న సిపిఐ నాయకులు

నిజాంపేట్, నవంబర్ 12, ప్రభాతవార్త

బాచుపల్లి మండల పరిధిలోని నిజాంపేట్ సర్వే నెంబర్ 109లో ప్రభుత్వ భూమిని 7 ఎకరాల 36 గుంటలు స్థలం కబ్జా చేసి జరుపుతున్న అక్రమ నిర్మాణాలపై బాచుపల్లి మండల డిప్యూటీ తహసీల్దార్ ప్రభుదాస్‌కు మంగళవారం సిపిఐ మండల సమితి ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ బాచుపల్లి మండల కార్యదర్శి పాలబిందెల శ్రీనివాస్ హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ బాచుపల్లి మండల పరిధిలో అనేక చోట్ల ప్రభుత్వ భూమి ప్రైవేట్ పత్రాలతో కబ్జా చేయడం అలవాటుగా మారింది. నిజాంపేట్ సర్వే నెంబర్ 109లో చాలా వరకు కబ్జా జరిగిందని, దీనిపై అనేక సార్లు కలెక్టర్‌కు, మండల తహసీల్దార్‌కు, కమీషనర్‌కు ఫిర్యాద చేయడం జరిగింది. కానీ తుతుమంత్రంగా కులగొట్టడం జరిగిందని గుర్తు చేశారు. వెంటనే అట్టి ప్రభుత్వ భూమిని గుర్తించి ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకోవాలని లేని పక్షంలో పెద్దఎత్తున నిరసన ప్రదర్శనలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆశీ యాదయ్య, వాసు, ఢిల్లేశ్వర్ రావులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి చేయండి : బిక్షపతి యాదవ్

నిజాంపేట్, నవంబర్ 12, ప్రభాతవార్త

నిజాంపేట్ బిజెపి అధ్యక్షుడు బిక్షపతి యాదవ్ ఆధ్వర్యంలో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్‌ని మంగళవారం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్‌ని కలిసి వివిధ కాలనీలలోని పలు సమస్యలను పరిష్కరించాలని కోరుతూ, వినతిపత్రం అందజేశారు. అదే విధంగా ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనలో పెద్దపీట వేయాలని వారు నూతనంగా బాధ్యతలు చేపట్టినందుకు బిజెపి తరపున ప్రజా సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సచిన్, ప్రసాద్, వెంకటేష్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల సంక్షేమమే ప్రధాన ధ్యేయం..

జీడిమెట్ల, నవంబర్ 12, ప్రభాతవార్త

ప్రశాంత్ నగర్ ఇండస్ట్రీయల్ ఏరియాలో జెఎస్పీ ఇంజనీరింగ్ అండ్ సర్వీస్ ఇండస్ట్రీయల్ కంపెనీలో పిల్ల శభాష్టియన్ అనే కార్మికుడు గత ఏడు సంవత్సరాలుగా జెఎస్పీ ఇంజనీరింగ్ కంపెనీలో పనిచేస్తున్నాడు. అకారణంగా విధుల నుంచి తొలగించడం జరిగింది. శభాష్టియన్ కార్మిక నాయకులు చింతల నాగరాజుని ఆశ్రయించగా కంపెనీ ఎండి ఆంజనేయులుచే చర్చలు జరిపి, ఆ కార్మికుడికి 1,50,000 రూపాయలు నష్టపరిహారం ఇప్పించడం జరిగింది. ఈ సందర్భంగ నాగరాజు మాట్లాడుతూ కంపెనీ యాజమాన్యాలు కార్మికులచే శ్రమ దోపిడీకి పాల్పడుతూ అన్యాయంగా విధుల నుంచి తొలగించడం ఎంతవరకు సమంజసం అని ఆగ్రహం వ్యక్తం చేశారు. మన తెలంగాణ ప్రభుత్వం కార్మికుల పేద ప్రజల పక్షపాతిగా పనిచేస్తుందని అన్నారు. కార్మికులకు ఏ కష్టం వచ్చిన తన వంతు న్యాయం చేయడానికి ముందుంటానని తెలిపారు. కాగా సోమవారం కార్మికుడికి నాగరాజు నివాసంలో చెక్కును అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇంటీరియల్ డిజైనర్ శేషురావు, దేవేందర్, సాయినాథ్, జనరల్ సెక్రటరీ శ్రీనివాసులు పాల్గొన్నారు.

తెలుగు భాషలో సమగ్రమైన పద కోశం అవసరం : న్యాయమూర్తి జస్టిస్ లక్ష్మణ్

చిక్కడపల్లి, నవంబరు 12 ప్రభాతవార్త: తెలుగు భాషలో సమగ్రమైన పదకోశం అవసరం ఉందని తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కె.లక్ష్మణ్ అన్నారు. ఇటీవలే పదవీ విరమణ చేసిన సుప్రీంకోర్టు ప్రధానన్యాయమూర్తి జస్టిస్ చంద్రచూడ్ మాతృభాషలో తీర్పులు అనువాదం చేయాలని నిర్ణయం తీసుకున్న నేపథ్యంలో పొరుగు రాష్ట్రాల వారి భాషలకు చెందిన పదకోశం సమగ్రంగా ఉన్నందున అక్కడ తీర్పులు త్వరితం అనువాదం అవుతున్నాయని అన్నారు. ఫిర్యాదుదారులు తమ భాషలో తీర్పులు తెలుసుకోవడం అవసరమన్నారు.మంగళవారం రాత్రి చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలో వంశీ ఇంటర్నేషనల్ ఇండియా సంస్థల నిర్వహణలో 52 మంది కథా రచయితలు రాసిన 'కొత్త కథలు-6వ భాగం ఆవిష్కరణ సభ ఆ సంస్థల నిర్వాహకులు కళాబ్రహ్మ డాక్టర్ వంశీ రామరాజు, డాక్టర్ తెన్నేటి సుధాదేవి ఆధ్వర్యంలో జరిగింది. 'కొత్త కథలు' సంపుటిని లాంఛనంగా డాక్టర్ ఆళ్ళ శ్రీనివాస్‌రెడ్డి(అమెరికా)కు అంకితమిచ్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జస్టిస్ కె.లక్ష్మణ్ హాజరై కథా సంపుటిని ఆవిష్కరించిన అనంతరం ప్రసంగించారు. వాస్తవాన్ని కథల రూపంలో అందించే రచయితలు సమాజ హితానికి దోహదపడతారన్నారు. నేడు అత్యధిక కేసులు ఫ్యామిలీ కోర్టులో ఉండటానికి కారణం సమాజానికి సరైన దిశానిర్దేశం లేకపోవడం అన్నారు. సభకు అధ్యక్షత వహించిన ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ ఓలేటి పార్వతీశం మాట్లాడుతూ సమాజ జీవితానికి మనిషి జీవితానికి సంబంధం తెలిపేదే కథ అన్నారు. భారతీయ సాహిత్యచరిత్ర కథతోనే ఆరంభం అయిందనాననరు. ఐలమ్మ మహిళా విశ్వవిద్యాలయం వైస్‌చాన్స్‌లర్ ఆచార్య సూర్య ధనంజయ్, తెలుగు విశ్వవిద్యాలయం వైస్‌చాన్స్‌లర్ ఆచార్య నిత్యానందరావు, నాట్యగురువు ప్రసన్న రాణి, జర్నలిస్ట్ మా శర్మ, దర్శకుడు రేలంగి నర్సింహారావు, జెవి.పబ్లికేషన్స్ నుంచి జ్యోతి వలబోజు తదితరులు పాల్గొన్నారు. గ్రంథ స్వీకర్

శిక్షణలో పాల్గొన్నడిసిసిబి బృందం



తమిళనాడులో పర్యటించిన పాలమూరు డిసిసిబి పాలకవర్గ బృందం

ఆమనగల్లు, నవంబరు12, ప్రభాతవార్త: ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా డిసిసిబి ఛైర్మన్, పాలకవర్గ సభ్యులు రెండు రోజుల పాటు తమిళనాడులో పర్యటించి అక్కడ జరిగిన రెండురోజుల శిక్షణలో పాల్గొన్నారు. దేశంలోని వివిధ రాష్ట్రాల డిసిసిబి ఛైర్మన్‌లు, పాలకవర్గ సభ్యులకు తమిళనాడులో శిక్షణ నిర్వహించారు. అందులో భాగంగా ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా డిసిసిబి ఛైర్మన్ మామిళ్ళపల్లి విష్ణువర్ధన్ నేతృత్వంలో డిసిసిబి పాలకవర్గ సభ్యులు శిక్షణలో హాజరైనారు.కాగామంగళవారం తమిళనాడు రాష్ట్రంలో నిమధురై డిసిసిబి పుండి పిఎసిఎస్‌లను వారు సందర్శించినట్లు డిసిసిబి డైరెక్టర్, ఉమ్మడి ఆమనగల్లు పిఎసిఎస్ ఛైర్మన్ గంప వెంకటేశ్ తెలిపారు. ఆయాకార్యాలయాల ద్వారా రైతులకు అందుతున్న సేవలను వారు క్షుణ్ణంగా తెలుసుకున్నట్లు తెలిపారు. రైతులకు ఇచ్చే రుణాలు, రికవరీ, వడ్డీ, వ్యవసాయ పనిముట్లు వంటివాటి గురించి తెలుసుకున్నట్లు ఆయన వివరించారు. డిసిసిబి పిఎసిఎస్ సభ్యులకు రెండురోజుల పాటు జరిగిన ప్రత్యేకశిక్షణఎంతో ప్రయోజనకరంగా సాగిందని సంతోషం వ్యక్తం చేశారు.

పంచలోహ విగ్రహాల అందజేత

నర్సింహ్మాయాదవ్ దంపతులను సన్మా నిస్తున్న కమిటీ సభ్యులు

ఆమనగల్లు, నవంబరు12, ప్రభాతవార్త: అంతరింతర కొండపై వెలసిన శ్రీప్రసన్నాంజనేయస్వామి దేవాలయానికి జంగారెడ్డిపల్లి గ్రామానికి చెందినభక్తుడు ఉప్పుల నర్సింహ్మాయాదవ్ పంచలోహ విగ్రహాలను విరాళంగా అందజేశారు. మంగళవారం ఆలయంలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో భక్తులసమక్షంలో విగ్రహాలను దాత ఉప్పుల నర్సింహ్మా యాదవ్ తనసతీమణితో కలిసి అందజేశారు. దీంతో దేవాలయంలో భక్తులు దాత కుటుంబసభ్యులను ఆలయమర్యాదలతో సత్కరించారు. అంతకు ముందు శ్రీ ప్రసన్నాంజనేయస్వామికి ప్రత్యేక పూజలు చేశారు. కోరిన కోరికలు తీర్చే కొంగు బంగారంగా విరజిల్లుతున్నశ్రీప్రసన్నాంజ నేయస్వామి దేవాలయాభివృద్ధికి భక్తులు సహకరించాలని భక్తులు ఆలయ కమిటీ సభ్యులు పప్పు పరమేశ్‌గౌడ్, దుడ్డు ఆంజనేయులుయాదవ్, రామచంద్రి, రవి,కొండల్, మల్లేశ్, మహేశ్, శ్రీశైలం, విజయ్, మొదలగు వారు పాల్గొన్నారు.

కలెక్టర్ పై దాడిచేసిన వారిని కఠినంగా శిక్షించాలి

నిరసన తెలుపుతున్న అధికారులు

మర్పల్లి నవంబరు 12 ప్రభాతవార్త : దుద్యుల్ మండలం లగచర్లలో విధి నిర్వహణలో ఉన్న జిల్లాకలెక్టర్‌అధికారులపై దాడిని ఖండిస్తూ మంగళవారం నాడు ఎంపిడీవో కార్యాలయంలో ఎంపీడీవో రాజమల్లయ్య కార్యాలం సిబ్బంది పంచాయితి సెక్రెటరీలు,ఐకెపిసిమ్మంతి నిరసన చేశారు.అధికారులపై దాడి చేసిన వారిని కఠిననంగా శిక్షించాలని వారు డిమాండ్ చేశారు.దాడి సిగ్గుచేటు: కలెక్టర్ అధికారుల పై దాడి సిగ్గుచేటని దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని ఎంతటి వారినైన వదులోద్దని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సురేష్‌యాదవ్.సీనియర్ నాయకులు రాములుయాదవ్,వెంకటేశం,గణేష్,రాచన్న,మహేష్,భారత్ పాల్గోన్నారు.

కార్యాలయం ముందు అధికారుల నిరసన

నిరసన వ్యక్తం చేస్తున్న మండల పరిషత్ కార్యాలయం అధికారులు

కోట్‌పల్లి,నవంబరు 12 ప్రభాతవార్త; వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్ కొడంగల్ ప్రత్యేక అధికారి వెంకట్‌రెడ్డి, ఇతర ప్రభుత్వ అధికారులపై దాడి చేయడం హేయమైన చర్య అని కోట్‌పల్లి మండల పరిషత్ కార్యాలయం అధికారులు నల్లబాడ్జీతో మంగళవారం నాడు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. కొడంగల్ నియోజకవర్గ పరిధిలోని దుద్యాల మండలం లగచర్ల గ్రమంలో ఫార్మా కంపెనీ ఏర్పాటు కోసం భూసేకరణ, ప్రజాభిప్రాయాలు సేకరణకు గ్రామానికి వచ్చిన కలెక్టర్ ప్రతీక్‌జైన్,అధికారులపై దాడి చేసిన వారిని చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారు పేర్కొన్నారు ఈకార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, ఉపాధిహమీ టెక్నికల్ అసిస్టెంట్ తదితరులు పాల్గొన్నారు,

సమస్యలు రాకుండా చూడాలి: ఎంఇఓ శ్రీనివాస్‌రెడ్డి

మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తున్న ఎంఇఓ శ్రీనివాస్

**ధారూరు, నవంబరు12, ప్రభాతవార్త ఃఃః